


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 26-04-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 188 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# కోచిలో దేశంలోనే తొలిసారి వాటర్ మెట్రో ప్రాజెక్టు

## తిరువనంతపురం-కాసరగడ్ వందేభారత్ రైలు

## డిజిటల్ సైన్స్ పార్క్‌కు ప్రధాని శంకుస్థాపన



తిరువనంతపురం: దేశంలో కేరళ లో తొలిసారి కొత్త మెట్రో వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. కోచి వాటర్ మెట్రో పేరుతో నీటిపై నడిచే మెట్రో సర్వీస్‌ను ప్రధాని మోదీ మంగళవారం జాతికి అంకితం చేశారు. అంతకుముందు ఆయన ఆ రాష్ట్రంలో మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపారు. ఇది తిరువనంతపురం నుంచి కాసరగోడ్ వరకు రాకపోకలు సాగిస్తుంది. అంతేగాకుండా డిజిటల్ సైన్స్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాల్లో భాగంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

'ఈ రోజు కేరళ కు మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చింది. అలాగే కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేరళ విద్యావంతుల రాష్ట్రం. ఇక్కడి ప్రజల కృషి, వినయం వారి గుర్తింపులో భాగం. దేశ రైల్వే నెట్‌వర్క్ వేగంగా మార్పు చెందుతోంది. అధిక వేగం కలిగిన రైళ్ల రాకపోకలకు సిద్ధం అవుతోంది. రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని మా ప్రభుత్వం నమ్ముతోంది' అని ప్రధాని తెలిపారు. రెండురోజుల కేరళ పర్యటనలో భాగంగా ఆయన సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు. ఈ సందర్భంగా మలయాళ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధానిని కలిశారు. కల నెరవేరిందంటూ సంతోషం వ్యక్తం చేశారు.

### వాటర్ మెట్రో ప్రత్యేకతలివే..!

దేశంలో, దక్షిణాసియాలోనే తొలి వాటర్ మెట్రో ఇదేనని, కేరళ రాష్ట్రం కలల ప్రాజెక్ట్ అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. కోచి మెట్రో రైల్ లిమిటెడ్ దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటుంది. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో బ్యాటరీ సాయంతో నడిచే 78

తరువాయి 2లో..

# నేడు సాయంత్రం ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు



అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదల చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శేషగిరిరావు తెలిపారు. ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో సాయంత్రం 5గంటలకు ఇంటర్ ఫలితాల ను విడుదల చేస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీలో ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ కలిపి మొత్తం రెగ్యులర్ విద్యార్థులు 9,20,552 మంది, ఒకేషనల్ విద్యార్థులు 83,749 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఏపీ ఇంటర్ ఫలితాలను bie.ap.gov.in వెబ్‌సైట్‌తో తెలుసుకోవచ్చు.

# తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లు..



తిరుపతి, (విజయభాను న్యూస్) : తిరుమలలో హెలికాప్టర్లు చక్కర్లు కొట్టాయి. నో ఫ్లై జోన్ నుంచి మూడు హెలికాప్టర్లు వెళ్లాయి. అయితే ఇవి ఎయిర్‌ఫోర్స్‌కు చెందినవని సమాచారం. కడప నుంచి చెన్నై వెళ్లే సమయంలో తిరుమల మీది నుంచి ప్రయాణించినట్లు తెలుస్తోంది. కానీ ఈ విషయాన్ని ఎయిర్‌ఫోర్స్ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. మంగళవారం మధ్యాహ్నం ఈ హెలికాప్టర్లు కన్పించాయి. తిరుమల నో ఫ్లైయింగ్ జోన్ అనే విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో విమానాలు, హెలికాప్టర్లు ఎగరకూడదనే నిబంధన ఉంది.

# యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు బెదిరింపులు..



లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు ప్రాణహాని చేస్తామంటూ బెదిరింపులు రావడం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. దీంతో ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ బెదిరింపులు '112' నంబరుకు వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ నంబరును ఆ రాష్ట్ర పోలీసు విభాగం అత్యవసర సర్వీసులకు వినియోగిస్తోంది. దుండగుడు ఈ నంబరుకు కాల్ చేసి త్వరలో సీఎంని హత్య చేస్తానని బెదిరించాడు. ఈ బెదిరింపుతో 112 ఆపరేషన్ కమాండర్ సుశాంత్ గోల్ఫ్ సిటీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రిహాన్ అనే వ్యక్తి ఫోన్ చేసినట్లు పోలీసులు

తరువాయి 2లో..

# ప్రజలందరికీ అందుబాటులో ప్రజల వద్దకే మెరుగైన వైద్యం

- పట్టణ ప్రాంత ప్రజలు యూపీహెచ్ సీ సేవలను వినియోగించుకోవాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని



గాజువాక (విజయభాను న్యూస్) : ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ప్రజలందరికీ అందుబాటులో ప్రజల వద్దకే మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలు, పట్టణాలలో ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తోందని జిల్లా ఇన్చార్జి ,వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పెద గంట్యాడ మండలం , జీవీఎంసీ ఆరవ జోన్ పరిధి , 77 వ వార్డు, నమ్మిదొడ్డిలో 101.50 లక్షలతో నూతనంగా నిర్మించిన 10 పడకల డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి చొరవతో రాష్ట్రవ్యాప్తంగా 528 యూ పీ హెచ్ సీ కేంద్రాలను నాడు నేడు ద్వారా 399 కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 10,032 పీ హెచ్ సీ లు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంగా,

తరువాయి 2లో..

# గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన రాహుల్



దాబాద్: పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. తనకు విధించిన శిక్షను నిలిపేయాలంటూ వేసిన స్టే పిటిషన్‌ను సూరత్ సెషన్స్ కోర్టు తిరస్కరించిన నేపథ్యంలో.. న్యాయస్థానం తీర్పును సవాల్ చేస్తూ ఆయన తాజాగా గుజరాత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'మోదీ' ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో సూరత్ కోర్టు.. రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ గతంలో తీర్పు చెప్పిన విషయం తెలిసిందే.

'దొంగలందరికీ మోదీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో?' అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ వ్యాఖ్యానించారంటూ గుజరాత్ భాజపా ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ న్యాయస్థానంలో పరువునష్టం దావా వేయడంతో ఈ కేసు వ్యవహారం మొదలైంది. దీనిపై విచారణ

తరువాయి 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో అనూహ్యమైన వాతావరణం

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మునుపెన్నడూ లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు పగటిపూట రోకండ్లు పగిలే ఎండ.. మరోవైపు విపరీతమైన ఈదురు గాలులు, అకాల వర్షాలు ప్రజల్ని అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా ఇరు రాష్ట్రాలకు వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది.

వాతావరణంలో తీవ్ర మార్పులు ఉంటాయని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. రాబోయే ఐదురోజుల్లో ఓ మోస్తరు వర్షాలు ఉంటాయని తెలిపింది. అంతేకాదు.. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో కొన్ని చోట్ల కుండపోత వానలు కురుస్తాయని తెలిపింది. 40-50 కిలోమీటర్ల వేగంతో గాలిదుమారం వీస్తుందని, అలాగే క్రికెట్ బాల్ సైజ్‌లో వడగండ్ల వానకు ఆస్కారం ఉందని హెచ్చరించింది. మరోవైపు పగటి పూట ఉష్ణోగ్రతల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తోంది. మొత్తంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేస్తోంది. గాలి విచ్ఛిన్నం, ద్రోణుల ప్రభావంతో వాతావరణంలో ఈ తరహా మార్పులు సంభవిస్తుయని పేర్కొంది వాతావరణ కేంద్రం.




# ప్రధాని మోదీ అభివృద్ధి విధానాలతో ఏకీభవిస్తున్నాం

## తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి, (విజయభాను న్యూస్) : ఎన్డీఏ అభివృద్ధి విధానాలపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రత్యేక హోదా సెంటిమెంట్ వల్లే ఎన్డీఏ నుంచి బయటికొచ్చామని స్పష్టం చేశారు. 'టైమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్: ద నీడ్ టు కీప్ ఫైటింగ్' అంశంపై జరిగిన సదస్సులో చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. ప్రధాని మోదీ

తరువాయి 2లో..

# బ్రిటన్‌లో జగన్నాథుడికి తొలి ఆలయం..

## రూ.250 కోట్ల విరాళం




లండన్: బ్రిటన్‌లోతొలి జగన్నాథస్వామి ఆలయ నిర్మాణానికి ఒడిశాకు చెందిన ఎన్నారై రూ.250 కోట్లు విరాళంగా

తరువాయి 2లో..

# రూ.33 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** వార్డులో తాగునీరు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మెరుగుకు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మూడవ జోన్, 23వ వార్డు పరిధిలోని చైతన్య నగర్, కేఆర్ఎం కాలనీలలో రూ.33లక్షల వ్యయంతో తాగునీరు, భూగర్భ మురుగు నీటి పైపులైన్లు ఏర్పాటుకు తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త అక్రమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఇప్పటికే ఎంతో సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని రానున్న రోజుల్లో విశాఖ పరిపాలనా రాజధాని అవబోతుందని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ విన్నపం మేరకు వార్డులో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం రూ.33 లక్షలతో తాగునీరు, భూగర్భ మురుగునీటి పైపులైన్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు, స్థానిక ప్రజలు. వైఎస్ఆర్ సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ కొరకు స్థల పరిశీలన చేస్తున్న నగర మేయర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆరిలోవ బిఆర్టిఎస్ రోడ్డు పెద్దగదిలి నందు బస్టాప్ లేక పోవడంతో స్థానికుల ఇబ్బందులను గుర్తించిన నగర మేయర్ బస్ స్టాప్ ను నిర్మించేందుకు జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పెద్దగదిలో మంగళవారం స్థల పరిశీలన చేశారు. పెద్దగదిలి నందు బస్ స్టాప్ లేనందున ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, ముఖ్యంగా స్కూల్ పిల్లలు, మహిళలు బస్సులు కొరకు ఎండ, వానలలో నిరీక్షించవలసిన సందర్భాలు స్వయంగా చూసి వారి కొరకు బస్ స్టాప్ నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మేయర్ తెలిపారు.

# క్రీస్తు ప్రపంచానికి శాంతి సందేశం...

### ఆత్మీయ స్వస్థత ఆశీర్వాద సభలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నబాబు...




కాకినాడ రూరల్.. మంగళవారం స్థానిక కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం మహిమ స్వస్థతశాల వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ స్వస్థత ఆశీర్వాద సభలులో ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు మరియు కాకినాడ జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రపంచానికి శాంతి సందేశాన్ని, ప్రేమ, దయ, కరుణ ప్రబోధించారని, ఆయన మార్గంలోనే మనమంతా పయనించాలని సందేశాన్ని ఇచ్చారు. అనంతరం స్వస్థత పాస్టర్ రెవరెండ్ ఇమాన్యుయల్ ఆధ్వర్యంలో కన్నబాబుకి గజమాలవేసి దుస్సాలువ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాషువా, వైసిపి నాయకులు కోమల సత్యనారాయణ, మైనారిటీ సెల్ కరీం భాష, స్వస్థతశాల సంఘ కాపరులు కృష్ణ, బాబి, జాన్, వరప్రసాద్, కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ వద్ద బహిరంగసభ జయప్రథం చేయండి..

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ స్టీల్‌ప్లాంటుకు, ప్రజలకు తీవ్రద్రోహం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలపై ఈనెల 26న సాయంత్రం స్టీల్‌ప్లాంటు ఆర్చి వద్ద (కూర్మన్నపాలెం) లో జరిగే బహిరంగ సభలో కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విజ్ఞప్తి చేసారు. సిపిఎం, కార్యకర్తలు, శ్రేణులు ప్రజలను సభకు సమీకరించాలని కోరారు.

క్రాంతినగర్‌లో జరిగిన ప్రచారభేరి క్యాంపెయిన్‌లో పాల్గొని ప్రసంగిస్తూ. ఆంధ్ర రాష్ట్ర మణిహారం, విశాఖ ఊపిరి అయిన వైజాగ్ స్టీల్‌ప్లాంటును కేంద్ర బిజెపి ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. ప్లాంటుకు స్వంతగనులు, 8500 మంది నిర్వాశితులకు ఉపాధి ఇవ్వడం లేదు. ఇప్పుడు ముడిసరుకు, వర్కింగ్ క్యాపిటల్, రైల్వే రేక్స్‌కు ఆటంకాలు సృష్టించి విశాఖ ఉక్కును ఖాయిలా చేసే కుట్రలో వున్నది ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీ కరిస్తోంది. కార్మికుల త్యాగాలతో బ్రిటిష్‌కాలం నుండి సాధించుకున్న కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులు హరిస్తోంది. వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు భారీగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోంది. లక్షలాది ఖాళీ ఉద్యోగాలు భర్తీచేయకుండా నిరుద్యోగ యువతను మోసగిస్తోంది. అన్నదాతలను వ్యవసాయానికి దూరం చేస్తోంది. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన ఎపి పునర్విభజన చట్ట హామీలు ప్రత్యేక రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పేర నిధులు, ఉత్తరాంధ్ర ప్యాకేజి అమలు చేయడంలేదు, కేంద్ర బిజెపి మన రాష్ట్ర ప్రజలకు ఇంతద్రోహం చేస్తుంటే అధికార వైసిపి, ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, జనసేనలు నిలదీయడంలేదు. బిజెపితో చెలిమికి, అధికారం కోసం వెంపర్లాడుతున్నాయి.రాష్ట్రానికి బిజెపి ద్రోహంలో పాలుపంచుకుంటున్నాయి. ఈ స్థితిలో ప్రజలు మోడీ ప్రభుత్వ విధానాలను త్రిప్పికొట్టాలి. స్టీల్‌ప్లాంటు కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి నేటి వరకు ప్రచారభేరి సాగుతోందని 26న స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరిగే బహిరంగసభలో ప్రజలు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు, ఎన్.శ్రీనివాసరావు, డి.గోపాలకృష్ణ, ఎం.ఆదినారాయణ, ఎస్.లోకేశ్వరరావు, ఎస్.ఏసుబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి తమ్ముళ్ళ సెల్ఫీ ఛాలెంజ్...



మధురవాడ (విజయభాను న్యూస్) : మేము అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సెల్ఫీల ద్వారా చూపిస్తున్నాం, మీరు చేసే అభివృద్ధి చూపించగలరా అంటు ప్రభుత్వాన్ని జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు తెలుగు తమ్ముళ్లు ఛాలెంజ్ చేస్తున్నారు. భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి ఆదేశాలు మేరకు పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ మరియు 6వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సెల్ఫీ ఛాలెంజ్ ను నిర్వహించారు. అనంతరం గరే గురునాథ్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో పేదలకు టిట్కో గృహాలు కేటాయిస్తే, అవి ఇంతవరకు అందజేయకపోగా వాటికి మీ పార్టీ రంగులు వేయడంపై గురునాథ్ మండిపడ్డారు. ఈ నాలుగేళ్లలో మీరు కట్టిన ఇళ్ల జాబితా చెప్పగలరా అంటూ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టీడీపీ హయాంలో తెచ్చిన పరిశ్రమల ముందు మా పార్టీ నాయకులు సెల్ఫీ దిగి ఇప్పుడు చాలెంజ్ చేస్తున్నామని, కనీసం ఒక్క పరిశ్రమ ముందైనా సెల్ఫీ దిగి ఇలా చూపగలరా అంటూ ప్రశ్నించారు. రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తే ఈ తుగ్లక్ ప్రభుత్వం మాత్రం కట్టిన టిట్కో ఇల్లులకి రంగులు పూసి ఆర్భాటం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి సాధ్యమైందని, పేద ప్రజలకు ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టిన అన్నా క్యాంటీన్ ను సొంత ప్రయోజనాల కోసం అటకెక్కించారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ తీరు మార్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోవార్డు మహిళా అధ్యక్షుల పెంటకోట బబ్బెలు,

ఆరోవార్డు బీసీ సెల్ ఉపాధ్యక్షులు సుంకరి నూక రాజు, ఆరో వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ భాష, తోలాపు భాను, చారి, తాడేల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కన్నబాబును మర్యాదపూర్వకంగా కలిసినజయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ కార్యవర్గం..

కాకినాడ రూరల్... మాజీ మంత్రి జిల్లా వైకాపా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబును వైద్య నగర్ తన క్యాంపు కార్యాలయంలో జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గంగిరెడ్డి త్రినాధరావు మాట్లాడుతూ ఇటీవల జయలక్ష్మి కోఆపరేటివ్ సొసైటీలో జరిగిన ఆస్తుల అవకతవకలపై దర్యాప్తు వేగవంతం అవుతుందని, డిపాజిటర్లు ఆందోళన చెందనవసరం లేదని, బ్యాంకులో లోన్లు తీసుకున్న వారి వద్ద నుండి ఆస్తులు జప్తు చేసి రికవరీ చేయడం జరుగుతుందని , జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ ఆస్తుల రక్షణకై సహకరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబును డైరెక్టర్ గౌరీ శంకర్, సుబ్బారావు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .



మొదటి పేజీ తరువాయి

# కోచిలో దేశంలోనే తొలిసారి వాటర్ మెట్రో ప్రాజెక్టు

ఎలక్ట్రిక్ హైబ్రిడ్ బోట్లు ఉంటాయి. వీటి కోసం 38 టెర్మినళ్లు నిర్మించారు. కోచి చుట్టుపక్కల ఉండే 10 ద్వీపాలను కలుపుతూ ఈ వాటర్ మెట్రో రాకపోకలు సాగిస్తుంది.

వాటర్ మెట్రో ప్రాజెక్ట్‌ను 1,136.83 కోట్ల వ్యయంతో నిర్మించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం, జర్మనీకి చెందిన ఫండింగ్ సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ కలిసి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. ఇది పూర్తిగా విద్యుత్ సాయంతో పనిచేస్తుండటంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. అలాగే, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

వాటర్ మెట్రో సర్వీస్‌తో కోచి పరిసర ప్రాంతాల్లో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని కేరళ ప్రభుత్వం భావిస్తోంది. దశల వారీగా ఈ సర్వీసుల సంఖ్య పెంచనున్నట్లు సీఎం విజయన్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు 12 గంటల పాటు ఈ మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఇందులో ఏసీ, వైఫై సౌకర్యం అందిస్తున్నారు.

ఒక్కో బోటులో 50 నుంచి 100 మంది ప్రయాణించవచ్చు. ఇవి కనిష్ఠంగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 22 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. అత్యాధునిక భద్రత, సమాచార వ్యవస్థ వీటిలో ఉన్నాయి. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో టికెట్ ప్రారంభ ధర ? 20 కాగా, గరిష్ఠ టికెట్ ఖరీదు 40. టికెట్లతోపాటు పాస్‌ల సౌకర్యాన్ని కూడా కేరళ ప్రభుత్వం తీసుకొచ్చింది. వారం రోజుల పాస్ ఖరీదు ? 180, నెల వారీ పాస్ ధర ? 600, మూడు నెలల పాస్ ఖరీదు ? 1500గా నిర్ణయించారు.

# యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు బెదిరింపులు..

గుర్తించారు.

రాష్ట్రంలో యోగి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫియా, గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం మోపారు. 2017 నుంచి ఇప్పటి వరకు 178 మంది క్రిమినల్స్‌ను యూపీ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చంపేశారు. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఇటీవల ఝాన్సీ వద్ద ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోపే దాదాపు 100కు పైగా కేసుల్లో నిందితులైన అతీక్, అతడి సోదరుడు అష్రాఫ్ హత్యకు గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీఎంకు హత్యాయత్నం బెదిరింపులు రావడం గమనార్హం.

ఇదిలా ఉంటే.. ప్రధాని మోదీ ) కేరళ పర్యటన సమయంలో ఆత్మాహుతి దాడులు జరుపుతామంటూ ఓ బెదిరింపు లేఖ రావడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. కేరళ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. జేవియర్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించి సోమవారం అరెస్టు చేశారు. కొచ్చి కమిషనర్ సేతు రామన్ మాట్లాడుతూ.."ప్రధానికి బెదిరింపు లేఖ పంపిన జేవియర్‌ను అరెస్టు చేశాం" అని తెలిపారు.

# ప్రధాని మోదీ అభివృద్ధి విధానాలతో ఏకీభవిస్తున్నాం

అభివృద్ధి విధానాలతో ఏకీభవిస్తున్నట్టు చెప్పారు."మోదీ ప్రపంచవ్యాప్తంగా దేశానికి గుర్తింపు తెచ్చారు. మోదీ వల్లే ఇవాళ ప్రపంచమంతా భారత్‌ను గుర్తిస్తోంది. పీపీపీ- పబ్లిక్, ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్ అన్నది కొత్త విధానం. టెక్నాలజీతో పేదరికాన్ని రూపుమాపవచ్చు. ఫిన్‌టెక్ దేశంలో కొత్త విప్లవాన్ని తెచ్చింది. డిజిటల్ టెక్నాలజీ, డెమోగ్రాఫిక్ డివిడెండ్ దేశాన్ని నడిపిస్తాయి. మోదీ తెస్తున్న మార్పులు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. ప్రధాని విధానాలను మెరుగుపెడితే 2050 నాటికి భారత్‌దే అగ్రస్థానం. రూ.500 కంటే పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రతిపాదిస్తున్నా" అని చంద్రబాబు తెలిపారు.

# బ్రిటన్‌లో జగన్నాథుడికి తొలి ఆలయం..

ఇచ్చారు. విదేశాల్లో ఆలయ నిర్మాణానికి ఇంత పెద్దమొత్తంలో విరాళం ఇవ్వడం ఇదే తొలిసారి అని అక్కడి మీడియా వర్గాలు వెల్లడించాయి. భూరి విరాళం సమర్పించిన బిశ్వనాథ్ పట్నాయక్ వృత్తి రీత్యా యూకేలో స్థిరపడ్డారు. లండన్ శివారులో జగన్నాథ స్వామి ఆలయం నిర్మించేందుకు అక్కడి స్థానికులంతా కలిసి శ్రీ జగన్నాథ సొసైటీ యూకే (ఎస్‌జేఎస్‌యూకే) పేరిట ఓ సంఘాన్ని ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి ఈ సొసైటీ విరాళాలు సేకరిస్తోంది. ఇటీవల అక్షయ తృతీయ రోజున ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించిన సంఘం సభ్యులు ఈ కార్యక్రమానికి బిశ్వనాథ్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన రూ.250కోట్ల విరాళం ప్రకటించారు.

బిశ్వనాథ్ బ్రిటన్‌లో పెట్టుబడుల సంస్థ ఫిన్‌నెస్ట్‌ను స్థాపించారు. ప్రస్తుతం ఆయనే ఆ సంస్థకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. దాదాపు 15 ఏకరాల్లో ఈ ఆలయం నిర్మించనున్నారు. 2024 చివరి నాటికి తొలివిడత నిర్మాణ పనులు ప్రారంభించాలన్న యోచనలో ఎస్‌జేఎస్‌యూకే ఉంది. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ తన ఎన్నికల ప్రచార సమయంలోనూ జగన్నాథస్వామి ఆలయ నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.మరోవైపు యూరప్ దేశాల్లో జగన్నాథ స్వామి సంస్కృతికి ఈ ఆలయం కేంద్రంగా మారుతుందని ఎస్‌జేఎస్‌యూకే ఛైర్మన్ సహదేవ్ స్వైన్ తెలిపారు. ప్రపంచ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ ఓ ప్రముఖ పుణ్యక్షేత్రంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన రాహుల్

చేపట్టిన ట్రయల్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అలాగే దీన్ని పై కోర్టులో సవాల్ చేసేందుకు వీలుగా 30 రోజుల గడువు ఇచ్చింది. అప్పటి వరకు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత రాహుల్‌పై ఎంపీగా అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం, పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి.. కనీసం రెండేళ్ల శిక్ష పడితే అనర్హతకు గురవుతారని గుర్తు చేసింది.

అనంతరం రాహుల్ గాంధీ సూరత్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. రెండేళ్ల జైలు శిక్షను నిలుపుదల చేయాలని.. అలాగే తనను దోషిగా తేలుస్తూ ఇచ్చిన తీర్పును సైతం నిలిపివేయాలంటూ రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఏప్రిల్ 3న విచారణ చేపట్టిన కోర్టు.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. తదుపరి విచారణలో భాగంగా ఏప్రిల్ 13న ఇరు పక్షాల వాదనలు విని 20న తీర్పు వెలువరించింది. తాజాగా దీనిని సవాల్ చేస్తూ రాహుల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.

# ప్రజలందరికీ అందుబాటులో ప్రజల వద్దకే మెరుగైన వైద్యం

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి మెరుగైన, ఉచితమైన, నాణ్యమైన వైద్య సేవలు ఈ కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. వైద్యంలో మరింత ఆధునికరణంగా ఆరోగ్య కేంద్రాలను , సిబ్బందిని తగిన రీతిలో శిక్షణ ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. ప్రతి 30 వేల మంది జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా నాడు - నేడు పథకం ద్వారా పురాతన ఆసుపత్రులు అన్నింటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా నమ్మిదొడ్డి గ్రామంలో ఈ 10 పడకల ఆసుపత్రిని అన్ని రకాల సదుపాయాలు, సేవలతో నిర్మించినట్లు తెలిపారు. ఈ ఆరోగ్య కేంద్రంలో సుమారు 172 రకాల మందులు, ఓపి సేవలు, 63 రకాల రక్త పరీక్షలు , మోతా శిశు సేవలు, ఎన్సీడీ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అదేవిధంగా ఈ-సంజీవిని , ఆయుష్మాన్ భారత్ , టెలి మెడిసిన్ వంటి సేవలు ఉంటాయని అన్నారు. మెడికల్ ఆఫీసర్ తో కలిపి ఏడుగురు సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ పరిసర ప్రాంత ప్రజలందరూ ఆరోగ్య కేంద్రంలో అందించు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నమ్మిదొడ్డి యూపీహెచ్సీ కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ కార్యక్రమాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, అనకాపల్లి ఎంపీ బి సత్యవతి , జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి , పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజు, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి , జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జగదీశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 40వ వార్డులో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు



ములగాడ (విజయభాను న్యూస్) : జోన్ -5 జీవీఎంసీ 40వ వార్డు ఎకేసీ కాలనీలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు జీవీఎంసీ బయాల్జిస్ట్ చక్రవర్తి పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జోన్ - 5 కమీషనర్ ఆర్జీవీ క్రిష్ణ, బయాల్జిస్ట్ చక్రవర్తిలు పాల్గొని మలేరియా నివారణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఏటా నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా ఈ ప్రాంతంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహణ కల్పించడం ఈ దినోత్సవం ముఖ్యోద్దేశ్యమన్నారు. ప్రపంచవ్యాప్తంగా, 106 దేశాల్లో 3.3 బిలియన్ ప్రజలు మలేరియా బారిన పడుతున్నారని 2012లో మలేరియా వలన 6,27,000 మంది మరణించారని మరణించిన వారిలో ఎక్కువగా ఆఫ్రికన్ పిల్లలే ఉన్నారన్నారు. 2007లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్యదేశాలన్ని కలిసి ఈ ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఏర్పాటుచేశాయని తెలిపారు. ముఖ్యంగా ఇంటిలోపల, ఆవరణలోనూ, ఇంటి పరిసరాలలోనూ ఉన్న నీటి నిల్వలను వారానికి రెండు రోజులు తొలగించి మరలా క్రొత్త నీటితో ఆ పాత్రలను నింపుకోవాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు పాటించి తద్వారా మలేరియా రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మలేరియా సిబ్బంది నిర్వహించిన భారీ అవగాహణ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్ తో పాటు శానిటరీ ఇనిస్పెక్టర్లు సచివాలయం సెక్రటరీలు, మలేరియా సూపర్ వైజర్లు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనపై ర్యాలీ




కొయ్యూరు, విజయభాను న్యూస్ : కొయ్యూరు మండలంలో కంతారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా నిర్మూలనలో దినోత్సవంలో బాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని, మలేరియాను నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి మాజీద బేగం, నేతల రమణ, ఆరోగ్య విస్తరణ అధికారితో పాటు, లక్ష్మీరాజు, శోభా రాణి, ఏఎన్ఎంలు పార్వతి, నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తాము

## అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలోని ఎస్సీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత పేర్కొన్నారు. ఇటీవల అమరావతి తాడేపల్లి గూడెంలోని వై.యస్.ఆర్.సి.పి కేంద్ర కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు మేరుగ నాగార్జున అధ్యక్షతన జరిగిన యస్.సి. ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశానికి అనకాపల్లి జిల్లా నుండి నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం మేజర్ పంచాయతీ సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత హాజరవటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడారు.అమరావతిలో అనేక అంశా లను... ఇప్పటికే యస్.సి లు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించా మన్నారు. వారి అభ్యున్నతకు చేయవలసిన కృషి పైన, పెద్దల సూచనలు, సలహాలు, చర్చిచటం జరిగిందన్నారు.

సదరు సమావేశంలో రాష్ట్ర నలుమూలల నుంచి యస్.సి సామాజిక వర్గ ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు,శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మేయర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుభంద విభగాల అధ్యక్షులు, మొదలగు వారు హాజరవటం జరిగిందన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం

భీమునిపట్నం : విజయబాను న్యూస్ : భీమిలి మండలంలో, ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల వెలుగు కార్యాలయం లో, మండల మహిళా సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసారు, మలేరియా, డెంగ్యూ, పైలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలలో మురికి నీరు, మంచినీటి నిల్వలు లేకుండా ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసీ, ర్యాలీ నిర్వహించారు,

ఈ కార్యక్రమానికి తాల్లవలస పి హెచ్ సి మెడికల్ ఆఫసర్ డాక్టర్ . శోభారాణి , హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ జీ. రాజకుమార్ , ఏ పి ఎం బి.రంగారావు, స్త్రీ నిధి మానేజర్ సుశీల గ్రేసీ, హెల్త్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల వీధిలో మా నమ్మకం నువ్వే జగన్



కాకర్లవీధిలో మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణ పరిధి కాకర్లవీధిలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరించారు. అనంతరం ఆయా లబ్దిదారుల ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, నల్లా శ్రీనివాసరావు, వంజరాపు విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభకనబర్చిన వారికి సర్టిపికెట్లు అందజేత



పరవాడ, (విజయభాను న్యూస్) : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపబడినది. 2021-22 సంవత్సరం నకు సంబదించి యస్ డిజీ థీమ్స్ సాధించుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 గ్రామ పంచాయతీ లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేముల హేమసుందర రావు సర్టిపికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఅర్ డి పద్మజ, హౌసింగ్ ఎఇ యమ్ యస్ ఎన్ రెడ్డి,గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్లపేట చెరువు ఆధునికీకరణ చేయకపోవడం పై కోరాడ సెల్ఫీ ఛాలెంజ్



భీమునిపట్నం, విజయబాను న్యూస్ భీమిలి నియోజకవర్గం పరిధి తగరపువలస ,చిల్లపేట చెరువు వద్ద శిలాఫలకం వేసి నిధులు మంజూరు చేసిన కూడా ఆధునీకరణ చేయకపోవడంపై కోరాడ రాజబాబు సెల్ఫీ ఛాలెంజ్ చేసారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చిల్లపేట పెద్ద చెరువు ఆధునీకరించి మినీ ట్యాంక్ బండ్ తరహాలో చేయడానికి శిలాఫలకం వేసి నిధులు మంజూరు చేయగ, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గెలిచిన తర్వాత అధికారంలోకి వచ్చి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తెం శెట్టి శ్రీనివాసరావు గెలిచి రాష్టానికి టూరిజం శాఖ మంత్రిగా అయినప్పటికీ మా చిల్లపేట పెద్ద చెరువు సిగ్గు పడుతూనే ఉంది టూరిజం మంత్రిగా ఉండి కూడా తాను గెలిచిన నియోజకవర్గం లో టూరిజంకు సంబంధించిన ఈ చిన్న పని కూడా చేయలేకపోవడం వై ఎస్ ఆర్ సి పి పార్టీ అసమర్ధతకు నిదర్శనమో, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు సమర్ధతకు నిదర్శనమో వారి ఆలోచనకే విడిచి పెడుతున్నానని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ఎద్దేవ చేశారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 28 ఆఖరి తేదీ వరకు గడువు

భీమునిపట్నం. విజయబాను న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల లో 5,6,7,8 తరగతులుకు ,జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, డిగ్రీ మొదటి సంవత్సరం 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశానికి నిర్వహించబడు ఎపిఆర్ఎస్ సిఏటి - 2023, ఎపిఆర్జెసీ & డిసి సిఈటి-2,సిఈటి 2023 యొక్క గడువు తేదీ ఈనెల 28 వరకు పొడిగించినట్లు ఎపిఆర్జెసీ ప్రిన్సిపాల్ కోడి. రాంబాబు తెలిపారు.ఆన్లైన్ ధరఖాస్తులను https: //aprs.apcfss.in ద్వారా సమర్పించగలరనీ అన్నారు.

# మలేరియా పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - సర్పంచ్ చంద్రశేఖర్ రావు



మునకలవలసలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

రాజాం (విజయభాను న్యూస్) : జి ఎమ్ అర్ ఐ టి రాజాం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మునకలవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మంగళవారం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది గ్రామంలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మునకలవలస గ్రామ సర్పంచి చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బూరడ పి ఎచ్ సి డాక్టర్ భార్గవి మాట్లాడుతూ దోమ కాటు వలన మాత్రమే మలేరియా వస్తుందని, చలి, వణుకు, విపరీతమైన జ్వరం మలేరియా లక్షణాలు అన్నారు. తక్షణమే వైద్యపరీక్షలు చేయించుకుంటే మలేరియా నుండి దూరంగా ఉండవచ్చన్నారు. జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సకాలంలో పరీక్షలు నిర్వహించుకుని మందులు వాడాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఆషా, ఆరోగ్యకార్యకర్తలు వ్యాధిని, నిర్ధారించేందుకు ఇప్పటికే రాపిడ్ దయాగ్నస్టిక్ కిట్లును సరఫరాచేసామని తెలిపారు. దోమ తెరలు వాడాలని, ఇళ్లలో క్రిమి సంహారిక మందు పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే దోమల నివారణకు తీసుకోవల్సిన జాగ్రతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ రాజు, సావిత్రి, పుణ్యవతి, పావని, స్వామి నాయుడు, హరీ, 104 సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్. వలంటీర్లు, శాసపు జనార్ధనరావు, గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది, ఎఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 29వ వార్డులో చలివేంద్రం ప్రారంభోత్సవం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మంగళవారం స్థానిక 29 వ వార్డులో వెంకటపతి రాజునగర్ లో కార్పొరేటర్ వురికిటి నారాయణరావు ఆధ్వర్యంలో వైఎస్ ఆర్సిపి నాయకులు సీతం రాజు సుధాకర్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఇటువంటి చలివేంద్రాలు ప్రారంభించడం వలన ఈ యొక్క రహదారిపై ప్రయాణం సాగించే వాళ్ళకి సేద తీరే విధంగా మరియు ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయం అని తెలియజేశారు అలాగే ఇటువంటి చలివేంద్రాలు దక్షిణ నియోజకవర్గం మొత్తం ప్రారంభించాలని అందువలన వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా వుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు పేట లో ఉన్న టైలర్ రామకృష్ణ అనే వ్యక్తికి కంటికి ఆపరేషన్ జరగడం వలన ఆయనకు కొంత ఆర్థిక సహాయం అందజేశారు అలాగే దక్షిణ నియోజకవర్గం లో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని వారికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ వురికిటి నారాయణరావు మరియు సచివాలయం క్లస్టర్ ఇంచార్జ్ నీలకంఠం పార్టీ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్ చోల్లంగి శేఖర్ సారిపిల్లి వెంకటరమణ సింగంపల్లి వెంకట్ కిలాని వెంకటేష్ ఏ ఎన్ బీచ్ రాజు ఓమ్మి కిషోర్ డోప్ప సూరిబాబు గండి అప్పలరాజు కోన గౌతమ్ పిల్ల గోవింద్ పసుపులేటి అప్పలరాజు దుర్గాప్రసాద్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కీటక జనిత వ్యాధులపై అప్రమత్తం మలేరియా నివారణ మనందరి బాధ్యత

## ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు... కీటక జనిత వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్ అన్నారు.మలేరియా నివారణ మనందరిపైనా ఉందన్నారు. మంగళవారం ప్రప్రంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద మలేరియా నివారణపై అవగాహనా ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రాంభించారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మలేరియా నివారణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. దోమల పెరుగుదలను అరికట్టడానికి డ్రైడేలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడా నీటి నిల్వలు లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. శుక్రవారం సోమవారం, బుధ వారాలలో డ్రైడే పాటించాలని స్పష్టం చేసారు. ఏదో ఒక పనిచేసామని కాకుండా క్రమశిక్షణతో పక్కాగా నివారణ చర్యలు చేపడితే ప్రజలను మలేరియా బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. దోమ తెరల వినియోగంపై గిరిజనులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీని అంబేద్కర్ కూడలి నుండి ఐటిడి ఏ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి, వైద్య సిబ్బంది, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# విజయభాను

## సంపాదకీయం

### చెరిపేస్తే చరిత్ర చెరగదు !

కాలనాళికలో నిక్షిప్తమైన మంచి, చెడుల చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు. తొలగిస్తే తొలగిపోదు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని విద్యా సంస్థల పాఠ్యాంశాల్లో తమకు అనుకూల మైనవి ఉంచి, ప్రతికూలమైనవి తొలగించేస్తే సచ్ఛీలు రమైపోతామనే భ్రమలతో సంఘ్ పరివార్, బిజెపి చేస్తున్న ప్రయత్నాలు సిగ్గుమాలినవి. కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో నడిచే జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ఇటీవల పది, 12 తరగతుల పాఠ్యపుస్తకాల నుంచి భారతదేశ చరిత్రకు సంబంధించిన ప్రధానమైన పాఠ్యాంశాలను తొలగించడం సంఘ్ పరివార్ తుంటరి చేష్టలకు పరాకాష్ట. మహాత్ముని హత్య, తదనంతరం సంఘ్ పరివార్‌పై నిషేధం వంటి ప్రధాన పాఠ్యాంశాలను తాజాగా తొలగించారు. కోవిడ్ నేపథ్యంలో సిలబస్ భారాన్ని తగ్గించే క్రమంలో హేతు బద్ధీకరణతో కొన్ని పాఠ్యాంశాలను తొలగిస్తున్నామంటూ గతేడాది ఎన్‌సిఇఆర్‌టి ప్రకటించింది. జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పాఠ్యాం శాలను, సంఘ్ పరివార్ నేతల అసలు బాగోతాన్ని చాటి చెప్పే అధ్యాయాలను, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పే అంశాలను, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ విలువలను పెంపొందించే పాఠ్యాంశాలను ఇప్పటికే తొలగించారు. తాజాగా ప్రచురించిన కొత్త పుస్తకాల్లో ప్రధానంగా జాతిపిత మహాత్మాగాంధీకి సంబంధించిన పాఠ్యాంశాలు, అలాగే సంఘ్ పరివార్‌పై నిషేధం వంటి భాగాలను తొలగించేశారు. గతేడాది సిలబస్ భారాన్ని తగ్గించాలనే పేరుతో తొలగిస్తే ఈ ఏడాది తొలగింపులకు కారణాలే చెప్పకపోవడం గమనార్హం. సంఘ్ పరివార్‌కు ప్రతికూలంగా ఉన్న పాఠ్యాంశాలు తొలగించేసి తాము సచ్ఛీలురమని అబద్ధాలు ప్రచారం చేసుకోవడానికి ఇదొక ఎత్తుగా కనిపిస్తోందే తప్ప మరో కారణమేదీ కానరాదు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచిన స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయిన చీకటి చరిత్ర సంఘ్ పరివార్‌ది. షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి యువకిశోరాలు ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి భారతావనికి స్వేచ్ఛ ప్రసాదించేందుకు నవ్వుతూ ఉరికంబమెక్కితే..పట్టుమని పది రోజులు కూడా కారాగారవాసాన్ని భరించలేక వి.డి సావర్కర్ వంటి నాటి మతతత్వ నేతలు బ్రిటీష్ పాలకులకు మోకరిల్లిన సిగ్గుమాలిన చరిత్ర సంఘ్ పరివార్‌ది. దేశానికి స్వతంత్రం సిద్ధించిన తర్వాత కూడా వారిది హీన చరిత్రే. మహాత్మ గాంధీ హత్య మొదలు..గోద్రా అనంతర మారణహోమం దాకా..గౌరీ లంకేష్, గోవింద్ పన్సారే, నరేంద్ర దభోల్కర్ వంటి హేతు వాదులను బలిగొన్న ముసుగు గూండాలు మొదలు కొని..దళితులను, మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న గోగూండాల వరకు.. వినాశకర, విధ్వంసకర మూఢత్వ భావజాలం నిండిన తడారని నెత్తుటి చరిత్ర సంఘ్ పరివార్‌ది. చరిత్రను మతోన్మాద ధోరణులతో తిరిగి రాయడానికి చేస్తున్న ప్రాజెక్టులో ఇది ఒక భాగం. కేవలం మతతత్వ అభిప్రాయ భేదాలను ప్రాతిపదికగా తీసుకుని కాలగర్భంలో నిక్షిప్తమైన గతాన్ని తొలగించలేమన్న ఇంగితం కూడా మోడీ సర్కార్‌కు లేకపోయింది. మొఘల్ సామ్రాజ్యం గురించిన మొత్తం అధ్యాయాలను తొలగించడం ద్వారా చరిత్రను వక్రీకరించే మెజారిటీవాదుల ధోరణిని ఎన్‌సిఇఆర్‌టి చర్య ప్రతిబింబిస్తోంది. మహాత్మా గాంధీ హత్య, తదనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించడానికి దారితీసిన పరిస్థితులకు సంబంధించిన కీలకమైన పాఠ్య భాగాలను తొలగించడం కచ్చితంగా ఆర్‌ఎస్‌ఎస్ విచ్ఛిన్నకర, హింసాత్మక పాత్రను తుడిచిపెట్టే ఉద్దేశ్యం మినహా మరొకటి కాదు. హేయమైన ఈ చర్యలను చైతన్యశీలురైన ప్రజానీకమే తిప్పికొట్టాలి. మన రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చింది. కానీ మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ విరుద్ధంగా విద్యను కేంద్రీకరించే పన్నాగాలు కొనసాగిస్తోంది. ఏకపక్షంగా నూతన విద్యా విధానాన్ని రుద్దుతోంది. కేంద్రీకరణ, కాషా యీకరణ, వ్యాపారీకరణ గావించే ఈ యత్నాలను ప్రజలందరం ప్రతిఘటించి తీరాలి. పార్లమెంటును దాటవేసి, రాష్ట్రాలను, విద్యతో సంబంధమున్న అన్ని పక్షాల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ భారత విద్యా వ్యవస్థను నాశనం చేయాలని చూస్తున్న సంఘ్ పరివార్ ఆగడాలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టాలి.

# ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

## ఏపీ జేఏసి అధ్యక్షుడు బొప్పరాజు




కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. డిమాండ్స్ పరిష్కారానికి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రం కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి పలు ప్రజాసంఘాలు, సీపీఐ సీపీఎం, సీఐటీయూ, గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించి అణచివేత ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. రెగ్యులర్, సీపీఎస్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, కంటింజెంట్, టైమ్ స్కెల్,రోజువారీ వేతన జీవులు, ఉపాధ్యాయులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పెన్షనర్స్ సమస్యలు పరిష్కారం లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిం దన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగ సంఘాలు పోరాటం జరిపిన ఫలితంగా అనేక ప్రయోజనాలు పొందామని, ప్రధాన డిమాండ్లు పరిష్కారం కోసం తప్పనిసరిగా అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపు ఇచ్చారు. 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్సీ నియమించాలని, పెన్షనర్లకు డిఆర్ ఏరియర్స్ పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పితాని త్రినాథరావు, సంసాని శ్రీనివాసరావు అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేలా కార్యదర్శులు చొరవ చూపాలి

*- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను మరింత ముందుకు తీసేకు వెళ్లేందుకు సచివాలయ కార్యదర్శిలే కీలకమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఆరవ జోన్, 77వ వార్డు పరిధిలోని అప్పికొండలోని నిమ్మిదొడ్డి సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కార్యదర్శుల మూమెంట్ రిజిస్టర్, హాజరు, డైరీలను పరిశీలించారు. కార్యదర్శులు అందరూ నిబద్ధతుగా పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారి ముంగట అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. "స్పందన"లో వచ్చిన ఆర్జీలను కాలయాపన చేయకుండా నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు. వార్డు కార్పొరేటర్ సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు.

# సీతంలో "డిజిటల్ డిటాక్స్"పై కార్యశాల

విజయనగరం, : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో "డిజిటల్ డిటాక్స్" పై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిధిలు గా బ్రహ్మ కుమారీలు రాజయోగిని బి.కె. హేమలత మరియు బి. కె మంజూష గార్లు పాల్గోనటం జరిగింది. సాంకేతికత మన జీవితం లో చాలా ముఖ్య మైన భాగమని,చదువుల నుంచి ఉద్యోగాల వరకు,వినోదం నుంచి విశ్రాంతి వరకు మనం డిజిటల్ తెరలను అవసరం కన్నా ఎక్కువ ఉపయోగిస్తున్నాము.మన దేహం,మనసు ఆరోగ్యం గా ఉండాలంటే మనం వీటికి కొంత దూరంగా ఉండడం అవసరమని, సాంకేతికత మన ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉందని,మన దృష్టి,నిద్ర,మెదడు అభివృద్ధి, తెలివితేటలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఎక్కువుగా స్క్రీన్ చూడడం మనల్ని ఒంటరిని చేస్తుందని,సాంఘిక ప్రసార మాధ్యమం మనలో అహంభావాన్ని పెంచుతుందని వివరించారు.దానిని ఎలా తగ్గించుకోవాలో విద్యార్దులకు సూచించారు.G-20 మరియు వై 20 యొక్క ప్రాముఖ్యతను వివరిచారు.అలాగే రోజువారి అలవాట్లలో బాగంగా ధ్యానం,యోగా మరియు క్రీడలు ద్వారా మెదడు చురుకుగా పనిచేస్తుందని తద్వారా పని ఒత్తిడిని అధిమించవచ్చునని పేర్కొన్నారు.వివిధ రకాల మెదడు ఉత్తేజపరిచే కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

## కవి సమయం

### ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్బాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహ మహోత్సవం ఏర్పాట్లు చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బందు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయుద్వాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని
- అగ్నిహోమము చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : వైశాఖం, షష్ఠి,ఉ.11.10
పునర్వసు పూర్తి (24-00) వ.సా. 5.27ల 7.12
బుధవారం
26-04-2023

a **మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్త మలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. b **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. g **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. i **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. j **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. k **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. L **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



## సంకీర్తన

**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కధల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కధలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కధల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి




గాజువాక (విజయభాను న్యూస్): మలేరియా నిర్మూలనకు అందరూ కృషి చేయాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపునిచ్చారు.

ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని గాజువాక నియోజకవర్గంలో నిర్వహించిన మలేరియా అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియాకు కారణమైన దోమలను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి సింహాచలం, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30 వ రోజుకు చేరుకున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగ రాజు ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 30వ రోజుకు చేరుకుంది. నియోజకవర్గంలో సుమారుగా అన్ని వార్డులలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమం చేపట్టిన ప్రతిచోట ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. డాక్టర్ కందుల నాగరాజుకి మంగళ హారతితో స్వాగతం పలికి అతని నాయకత్వాన్ని బలపరిచారు.ఆయన వెంటే తాము ఉంటామని ప్రకటించారు. సోమవారం 36వ వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. అడుగడుగునా ప్రతి గడపకు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమానికి ప్రజల నుంచి ఊహించని స్పందన వస్తుందని తెలిపారు. జనసేన పార్టీ పట్ల ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు గట్టిగా నమ్ముతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో రానున్నది జనసేన ప్రభుత్వమే నని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు. పుష్పవతి అయిన అమ్మాయికి పట్టుబట్టలు ఈ సందర్భంగా 36వ వార్డు ఆసిపాప వీధిలో పుష్పవతి అయిన శాంతి అనే అమ్మాయికి డాక్టర్ కందుల నాగరాజు పట్టు బట్టలు అందజేశారు. ఆమెను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , రామకృష్ణ, నజీరా, లలిత , మంగ , జానకి, రాజేశ్వరి, హేమ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పివిటీజీ గ్రామాలలో అభివృద్ధి చేసింది టీడీపీయే, వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

## ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్..




అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్ : హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ సోడా గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పీవీటిజి సోదరుల గ్రామాలలో నిజమైనా అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన కనీసం అభివృద్ధి శూన్యమని ఎక్కడ చుసిన అభివృద్ధి కుంటుపడిందని సోడా గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ హయాంలో సీసీ రోడ్డు శాంక్షన్ అయిందని కానీ ఎన్నికలు రావడంతో సీసీ రోడ్డు ఆపేసి వైసీపీ ప్రభుత్వంలో కనీసం నిర్మాణం చేపట్టలేదని వర్షం పడితే తిరగలేని స్థితి బురద మాయంగా మారుతుందని గ్రామంలో గత టీడీపీ ప్రభుత్వంలో ఉచిత మేకలు, కోళ్ళు ట్రైకర్ రుణాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వనీదేనాని కనీసం డ్రైనేజీ, మంచినీటి సమస్య తీర్చలేని దుస్థితి నెలకొందనీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని పరిస్థితి జీవో నెంబర్ 3 రద్దు చేసిన దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం సోడా గ్రామంలో సమస్యలను సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వన్ని మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో...

మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, ప్రధాన కార్యదర్శి శిర్గం సూర్యకాంతం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, తాడ్డిపుట్టు సర్పంచ్ సొమెలి సత్యవతి,కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు పాతకోట మాజీ సర్పంచ్ పేలుమాల రామలింగం,టీడీపీ సీనియర్ నాయకులు సొమెలి లక్ష్మయ్య, పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ గ్రామస్తులు సిదరి సుబ్బారావు, సిదరి కోటి,వాసు, బాబురావు, రామకృష్ణ, విజయ, సునీతా జ్యోతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైయస్ఆర్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి విడుదల





పరవాడ, విజయభాను న్యూస్ : జివిఎంసి 85 వ వార్డు లంకెలపాలెం జివిఎంసిజోన్ 6 పరిధి లో 1 కోటి 23 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన యుపిహెచ్ సి వై.ఎస్.ఆర్ ఆరోగ్య కేంద్రం మరియు వెల్నెస్ సెంటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య,వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు మరియు విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు విడదల రజిని ,అనకాపల్లి పార్లిమెంట్ సభ్యురాలు భీసెట్టి వెంకట సత్యవతమ్మ, పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి వర్యులు విడదల రజిని కి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు దుశాలువాకప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పఠాన్ శెట్టి సుబాష్ ,85వ వార్డు కార్పోరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ ,79వ వార్డు వైసిపి ఇంచార్జి అప్పికొండ మహలక్ష్మి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరామునాయుడు, మండల జెసియస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించండి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు,జిల్లాలో గిరిజన కుటుంభాలు కుటుంభ నియంత్రణకు దూరంగా ఉండటం వల్లనేఅనారోగ్యకర పిల్లలు, రక్త హీనతతో కూడిన పిల్లలు జన్మిస్తున్నారని, వారికి అవగాహన లేకనే ఎక్కువ మంది పిల్లలను కంటున్నారని పలు విశ్లేషణలు ఉన్నందున వారికి కుటుంభ నియంత్రణ పట్ల పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ ఫరిధిలో గల 11 మండలాల ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లతో నిర్వహించిన సమావేశంలో రక్త హీనతపై అధికారులతో అధికారులతో ఆరా తీసిన కలెక్టర్ మాట్లాడుతూ, కుటుంభ నియంత్రణ చేసుకోవటం వల్ల లాభాలు, చేసుకోపవటం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. పునరుత్పత్తి వారి హక్కు అయినందున, ఎవరినీ బలవంతం చేయరాదని, వారికి అవగాహన కల్పించి వారి నిర్ణయానికే విడిచి పెట్టాలని సూచించారు.

ఐతే జిల్లాలో అనేకమంది పిల్లలు, గర్భిణీలు, బాలింతలు రక్త హీనత తో భాద పడుచున్నారని, అటువంటి వారిని గుర్తించి వారికి తగు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, చికిత్సలు అందించాలని, ముఖ్యంగా ఐరన్, ఫోలిక్ ఏసిడ్, మల్టి విటమిన్లు అందించాలని, ఇతర వ్యాధులతో భాద పడుచున్న వారిని గుర్తించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భవతులను ముందుగానే గుర్తించి నమోదు చేయటం ద్వారా వారని ట్రాక్ చేయటానికి వీలవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్ సి హెచ్ నమోదు ముందుగా చేయాలని పలువురు సిడిపిఓలు కలక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు సంబంధించి ఆరోగ్య శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రతి సూపర్వైజర్ నెలలో కనీసం పది నుండి 15 గ్రామాలలో పర్యటించాలని, అంగన్వాడి కార్యకర్తలకు రక్త హీనత, గర్భిణీ, బాలింతల నమోదు పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య భాద్యత ఆశా వర్కర్, ఎఎన్ ఎంలదే కాదని, అంగన్వాడీలకు కూడా భాద్యత ఉందని గుర్తించాలన్నారు. మండలాల వారీగా నలుగురు కన్నా ఎక్కువ మంది పిల్లలను కన్న వారి వివరాలు సేకరించి వారికి, ఆయా గ్రామ సర్పంచులు, వైద్యాధికారులు, తహసిల్దార్, ఎంపిడిఓ ల ద్వారా కుటుంభ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి సూర్య లక్ష్మి, సిడిపిఓలు, సూపెర్వైజర్లు, కార్యాలయ పర్యవేక్షకులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో యుపి హెచ్ సి అస్పత్రి

## ఆరోగ్యశాఖామంత్రివర్యులు విడుదల రజిని





పరవాడ, విజయభాను న్యూస్ : జీవిఎంసి 77 వ వార్డు నమ్మిదొడ్డి జంక్షన్ లో 1 కోటి 1లక్ష 50వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన పది పడకల డా"వైయస్ అర్ అర్బన్ ,ప్రైమరీ హెల్త్ సెంటర్ ను భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని , అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ , గౌరవ మేయర్ గొల్లగాని హరివెంకట కుమారి, గౌరవ పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున ,జివిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి రజినీ మాట్లడుతూ ప్రతి పేదవాడుకి అందుబాటులో ఉండే విధంగా ఈహెల్త్ సెంటర్ లును అంధుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు..ఇంతటీ చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలు వురు అధికారులు, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీర్లు, వాలంటీర్లు, గృహసారదులు,ప్రజలు, పాల్గొన్నారు.

# తగరపువలసలో ఘనంగా కొత్తమ్మతల్లి, దుర్గాలమ్మ, ఎల్లారమ్మతల్లి పసుపు కుంకుమ మహోత్సవాలు

భీమునిపట్నం : విజయభానున్యూస్ : జీవిఎంసీ రెండవ వార్డ్ తగరపువలస లో శ్రీ కొత్తమ్మతల్లి,శ్రీ దుర్గాలమ్మ యళ్లారమ్మ తల్లులకు పసుపు-కుంకుమ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మంగళవారం ఎండ ఎక్కువగా ఉండడంతో భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా ఆలయం వద్ద టెంట్ లను వేసారు. అంతేకాకుండా ఆలయాల వద్ద భక్తులు సేదతీరడానికి యూత్ ఆధ్వర్యంలో ఎక్కడకక్కడ మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసారు. అదేవిధంగా స్థానిక బైపాస్ రోడ్డు లో ఉన్న ఎల్లారమ్మ తల్లిని జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ పంచకర్ల.సందీప్ దర్శించుకున్నారు. . అనంతరం మంచినీళ్లు, మజ్జిగ అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ ఒకటవ వార్డు అధ్యక్షురాలు పరిమి.భువనేశ్వరి ఈ మజ్జిగను పంపిణీచేశారు. దుర్గాలమ్మ గుడి ఆలయం వద్ద కాణిపాకం యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ,లెమన్ వాటర్ పంపిణీ చేసారు.తగరపువలస దేవి స్వీట్ షాపు వారి ఆధ్వర్యంలో చక్కెర పొంగలి పంపిణీ చేశారు.



# ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడుస్తున్న వైసీపీ ప్రభుత్వం

## వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం, విజయభాను న్యూస్ : పేద ప్రజల పాలిట పెన్నిధిగా నడుస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పుణ్యమా అని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆ పథకాన్ని నిర్వహించలేమని చేతులెత్తేయడంపై ఆనంద పురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజ శేఖర్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నేడు వై సి పి ప్రభుత్వంలో ఆ పథకానికి తూట్లు పొడిచే విధంగా ఉందని నవీన్ జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజలకు ఎంతో మేలు చేకూరుందని అయితే ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత, అనవసర ఖర్చుల కారణంగా ఈ పథకానికి తూట్లు పడుతున్నాయని, ఇప్పుడు ప్రైవేట్ ఆస్ప త్రులు ఇక తాము రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సలు అందించలేమని చేతులెత్తేస్తున్నాయన్న వార్తలు సామాజిక మాధ్యమాల్లో వస్తుండడంతో పేద బడుగు బలహీన వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం ప్రవేట్ ఆసుపత్రి వర్గాలతో సంప్రదించి రాజీవ్ ఆరోగ్యశ్రీని నిరాఘవటంగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాలు కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# పెదనాగమయ్యపాలెం యువతకు

## క్రికెట్ డ్రెస్సులు వితరణ



భీమునిపట్నం,, విజయభాను న్యూస్ :: భీమిలి మండలం పెద నాగమయ్యపాలెం లో పంచాయతీ లో ఉన్నయువతకు క్రీడలు మీద మక్కువ ఎక్కువ ఆ విషయం తెలుసుకున్న సూపర్ సర్పంచ్ బొడ్డు దుర్గారావు ఉప సర్పంచ్ దల్లి నర్సింగ్ రెడ్డి సొంత నిధులు తో యువతకు క్రికెట్ (డ్రెస్) లను అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లా డుతూ క్రీడలు మానసిక ఒత్తిడి పాలద్రోలడంతో పాటు శారీరక ఆరోగ్యం ని ఇస్తాయని అంతే కాకుండా వివిధ మనస్తత్వాలు కలిగిన వారి మధ్య స్నేహ బందాలను పెంపొందిస్తాయని ఈరోజుల్లో వివిధ రకాల ఆహారపు అలవాట్లు వలన ఊబకాయం తో అనారోగ్యం పాలు అవుతుండటం వీటికి సరైన ఔషధం కేవలం క్రీడలు వీటి విషయం లో మా పంచాయితీ యువత ముందుంటుంది వీరికి మా వంతు చేయగలిగిన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు

ఈ కార్యక్రమంలో....

సూపర్ సర్పంచ్ బొడ్డు దుర్గారావు - ఉప సర్పంచ్ దల్లి నర్సింగ్ రెడ్డి - పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

# వినోద్ కుమార్ తో ఏమ్మెల్యే అదీప్ అత్మీయ సమ్మేళనం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మంథలము పెదముశిడివాడ వైసిపి నాయకులు మారేడిపూడి వినోద్ కుమార్ నూతన గృహన్ని స్ధానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సందర్శిం చారు. అనంతరము వినోధ్ కుమార్ కుటుంబ సభ్యులుతో కాసేపు ముచ్చటించారు.. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ పల్లా కబడ్డీ అప్పారావు, యలమర్తిబుజ్జి (లెజండ్), కార్యకర్తలు మరియు వినోధ్ కుమార్ కుటుంబ సభ్యులు తథితర్లు పాల్గోన్నారు.

# ఘనంగా అదిశంకరాచార్యులు జయంతి



పరవాడ, విజయభాను న్యూస్: అనకాపల్లి జిల్లా మాటూరు గ్రామంలో మంగళ వారము జగద్గురువు శ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు జయంతి మహెూత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్టి మోజు ఆశాజ్యోతిరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హజరైన్నారు. ఈమెకు అనకాపల్లి జిల్లా సంఘం నుంచి మాటూరు గ్రామం నుంచి ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతము అశాజ్యోతిను సభ్యులు దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దిమిలి రాజేష్ , జిల్లా కన్వీనర్ కోలాంటి రాజు,అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ సత్యనారాయణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాలు జగదీష్ , చోడవరం నియోజకవర్గం కన్వీనర్ చుక్కా వెంకట సత్తిరాజు , పెందుర్తి కన్వీనర్ మాటూరు మండలం కమిటీలు మాటూరి మహిళా మండల కమిటీలు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం విజయవంతం చేశారు.

అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.

# సమస్యలు పరిష్కరించాలి - పౌర సంక్షేమ సంఘం



మధురవాడ (విజయభాను న్యూస్) : పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహా విశాఖ 5 వ వార్డ్ శివశక్తి నగర్ కార్యాలయంలో అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పౌర సంక్షేమ సంఘం తరపున గ్రంథాలయం ఏర్పాటు, ఎస్సీ హాస్టల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పై ఇప్పటికే పలు మార్లు జోనల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. అదే విధంగా పౌర సంక్షేమ సంఘం తరపున చంద్రపాలేం ఉన్నత పాఠశాల వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, బెల్లపు పాపారావు, నాగేశ్వరరావు, జగన్మోహన్ రావు, బ్రిక్స్ శ్రీనివాసరావు, వరలక్ష్మి, నూకవరపు బాబ్జి, అప్పన్న, ఆశాజ్యోతి, ఆశా స్వరూప్, ఉమామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల ఆరోగ్యంపై అవగాహన




మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డు పరిధి పిఎంపాలెం సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో స్త్రీల ఆరోగ్యం పై సవ్యా మహిళ మండలి తరుపున కుషాల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారము అవగాహన సదస్సు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు న్యూట్రీషన్ పై తదితర అంశాలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాసవ్యా మహిళ మండలి, కమ్యూనిటీ కోఆర్డినేటర్, ప్రసన్న లక్ష్మీ, రమ్య పాల్గొని బాలికలు నుండి రుతు విరతి స్త్రీ వరకు వారి ఆరోగ్యము విషయములో రాగి పిండితో వెజిటబుల్స్ ఉప్మా అలాగే రాగి పిండి లో ఏటువంటి ఉపయోగాలు ఉన్నాయనే విషయాన్ని తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

అంగన్వాడీ టీచర్ సంతోషి, ఎ ఎన్ ఎం భవాని, మహిళ పోలీసులు దివ్యా,సంతోషి, ఆ వార్డు లో గల గర్భిణీలు, బాలింతలు, మెనోపాజ్ స్త్రీలు,మహిళలు, కిషోరా బాలికలు పాల్గొన్నారు.

# మానవతా విలువలకు పట్టం కట్టే పరిపాలన మనది

## - డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



మాడుగుల, విజయభాను న్యూస్ : నగరం సచివాలయం పరిధిలోని ఒంటికొంప శ్రీరామపురం, దొర్ల గోటివాడ గ్రామలలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ముత్యాలనాయుడు.

దొర్ల గొటివాడ నుండి తాచేరు నదిపై వంతెన, రోడ్డు నిర్మాణం కోసం రూ.7.5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపిన డిప్యూటీ సీఎం.

ఓ.కె.శ్రీరామపురం, డి.గోటివాడ, అల్లువారి కల్లలు, గొల్లలపాలెం గ్రామలలో 479 ఇళ్లకు ఇంటికి కుళాయి ఏర్పాటు కోసం రూ. 1.49 కోట్ల రూపాయలు మంజూరు, అదనపు నీటి అవసరాల నిమిత్తం ఒక 20వేల, రెండు 10వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మానాణికి నిధుల మంజూరు.

గ్రామంలో అత్యవసర పనుల నిమిత్తం 20 లక్షల రూపాయల మంజూరు. మానసిక వికలాంగుల వృద్ధులు, దివ్యాంగులను, దీర్ఘకాలిక వ్యాధి గ్రాస్తులను అప్యాయంగా పలకరించి ఆర్థిక సహకారం అందించిన డిప్యూటీ సీఎం. అంగన్వాడీ కేంద్రన్ని పరిశీలించి చిన్నారుల సంరక్షణపై అయాలకు దిశా నిర్దేశం, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు తినుబండారాలు పంపిణీ. గ్రామాల్లో ఉన్న పలు సమస్యలపై వినతుల స్వీకరణ, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులు ఆదేశించిన డిప్యూటీ సీఎం.

# హిందూ మనోభావాలను దెబ్బతీసిన జగన్ ప్రభుత్వం

## జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : హిందూ మనో భావాలను దెబ్బతీసిన జగన్ ప్రభుత్వం అని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అన్నారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాశర్ల మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం హిందూ దేవాలయాల మీద కుట్ర పన్నుతున్నారేమో అనే అనుమానం కలుగుతుంది వైసీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి కూడా హిందూ దేవాలయాల మీద అనేకసార్లు దాడులు జరగడం మనందరికీ తెలిసిందే అని అన్నారు ఉత్సవాలు సమయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అదే పరిస్థితి ఈరోజు సింహాచలం దేవస్థానంలో చందనోత్సవం నిర్వహణ విఫలమైంది ఈ చందనోత్సవం విఫలమవడానికి పెందుర్తి స్వామీజీ కూడ ఒక కారకుడని ఆరోపించారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఎక్కడ విఫలం చెందలేదు అంతా సక్రమంగా జరిగిందని నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో వెల్ల డించడం చాలా బాధాకరమైన విషయం అన్ని వసతులు వనరులు కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానం లోనే సాధ్యం కానీ దర్శనాలు సింహాచలం దేవస్థానంలో ఎలా జరిగాయో మంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు వివిఐపి దర్శనాల కోసం అంతరాయం దగ్గరలో 10 గోతులు తీశారని తీసే టప్పుడు దేవాలయం అదురు కూడా వచ్చిందని అన్నారు ఇటువంటి కార్యక్రమాలు చేసే టప్పుడు ఆగమశాస్త్రం పండి తుల సలహాలు తీసుకుంటే చాలా మంచిదని ఎక్కడా కూడా తప్పు జరగదని అన్నారు 2012లో కాంగ్రెస్ హయాంలో చందనోత్సవం ఘోరంగా విఫలమైనప్పుడు ఒక ఐ ఎఫ్ ఎస్ అధికారి ఒ అర్ వి రెడ్డి కమిటీ వేసి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది సలహాలు లో భాగంగా అంతరాలయంలోకి వివిఐపీలు వెయ్యి మంది వీఐపీలు 4000 మందిని అనుమతించాలని సూచించగా ఈ సంవత్సరం ఏకంగా 12 వేల మందికి విఐపి వీవీఐపీలుగా అనుమతి ఇస్తూ పాసులు జారీ చేసి ఘోరమైన తప్పిదం చేశారు ప్రతి సంవత్సరం కూడా ఆ సలహాలు సూచనలు పాటించడం వలన ఎటువంటి ఇబ్బంది కలగలేదు ఆ కమిటీ సూచించినటువంటి సలహాలు తీసు కున్నట్లయితే ఇటువంటి ఘోరమైన తప్పిదం జరిగేది కాదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని హితవు పలికారు. చందనోత్సవం లో అడుగడుగునా తప్పిదాలు జరిగాయని అవన్నీ కప్పిపుచ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని అన్నారు సమావేశంలో కార్యాలయ కార్యదర్శి మేడపల్లి సురేంద్ర,తమ్మిన విజయ్,అన్సారి మధు, కోనేటి సురేష్ పాల్గొన్నారు.



జగత్ జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా ఈరోజు పూజలు నిర్వహించడం జరిగింది భారతదేశంలో హైందవ ధర్మానికి జీవం పోసిన మహానీయుడు జగద్గురు ఆదిశంకరాచార్యులని ఆయన అడుగుజాడల్లో అందరం నడవాలని ఆ పరమశివుడు ప్రతిరూపమే అని విశాఖ జిల్లా విశ్వబ్రాహ్మణ సంగం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండబాబు విశాఖ జిల్లా సంఘం బంగారు సురేషు సభ్యులు పాల్గొన్నారు.



38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయనరసింహ చారి మంగళవారం వార్డులో బుక్కా వీధి కాదమ్మార్ వారి వీధి పంజా జంక్షన్ ఘుశ్ హాస్పిటల్ దగ్గర ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు మంచినీళ్లు వాటర్ ఇబ్బంది మరియు కోటి యాభై లక్షలు వార్డుకు సంబంధించినటువంటి పనులు గురించి జోనల్ కమిషనర్ పబ్లిక్ వర్క్ ఏఈ శానిటరీ సానిటరీ ఇన్స్పెక్టర్ సెక్రెటరీ తర్వాత వాటర్ ఏఈ అండర్ గ్రౌండ్ ఏఈ పర్యటన చేయడం జరిగింది గతంలో కమిషనర్ కి కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# పక్షవాతాన్ని ఓడించండి!



పక్షవాతం పెద్ద సమస్య. చెట్టంత మనిషిని ఉన్నట్టుండి నిట్ట నిలువునా కూల్చేస్తుంది. చేవలుడిగేలా చేస్తుంది. తీవ్రమైతే ప్రాణాంతకంగానూ పరిణమిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలకు రెండో అతిపెద్ద కారణం పక్షవాతమే. దీన్నుంచి కోలుకున్నా ఎంతోమంది వైకల్యంతో బాధపడటం తెలిసిందే. సరిగా మాట్లాడలేకపోవటం, ఆలోచించలేకపోవటం, ఉద్యోగం కోల్పోవటం, ఆదాయం తగ్గిపోవటం, నలుగురితో కలవలేకపోవటం వంటి ఇబ్బందులూ ఎదుర్కొంటుంటారు. ఇలా ఇది ఆర్థికంగానూ దెబ్బతీస్తుంది. పక్షవాతం ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా రావొచ్చు. మెదడు రక్త నాళాల్లో గడ్డలు ఏర్పడటం, రక్తనాళం చిట్లిపోయి మెదడులో రక్తస్రావం జరగటం.. ఇలా రెండు రకాలుగా పక్షవాతం రావొచ్చు. ఏ కారణంతో రక్త సరఫరా ఆగిపోయినా మెదడుకు తగినంత ఆక్సిజన్ అందదు. ఆ భాగం దెబ్బతింటుంది. చచ్చుబడిపోతుంది. మంచి విషయం ఏంటంటే- దాదాపు అన్నిరకాల పక్షవాతాలను నివారించుకునే అవకాశముండటం. వయసు, కుటుంబంలో ఎవరైనా పక్షవాతానికి గురవటం, మగ ఆడ బేధాల వంటివి మన చేతుల్లో లేకపోవచ్చు. కానీ పక్షవాతానికి దారితీసే చాలా ముప్పు కారకాలను కచ్చితంగా నియంత్రించుకోవచ్చు. పక్షవాతం బారినపడకుండా కాపాడుకోవచ్చు. అలాంటి కొన్ని ముప్పు కారకాల గురించి తెలుసుకొని, అవగాహన పెంచుకోవటం మంచిది.

**అధిక రక్తపోటు**

పక్షవాతానికి అధిక రక్తపోటు ప్రధాన కారణం. నియంత్రించుకోగదగిన ముప్పు కారకాల్లోనూ అతి ముఖ్యమైనది ఇదే. దీని మూలంగానే సగానికి పైగా మంది పక్షవాతం బారినపడుతున్నారు. అధిక రక్తపోటు మూలంగా రక్తనాళాలు దెబ్బతింటాయి. దీంతో తేలికగా రక్తనాళాలు చిట్లుతుంటాయి. రక్తం గడ్డలు ఏర్పడుతుంటాయి. అధిక రక్తపోటు వల్ల కొందరికి మెదడులో రక్తనాళాలు బలహీనపడి రక్తస్రావం జరగొచ్చు. ఇవన్నీ పక్షవాతం ముప్పును పెంచేవే. కాబట్టి రక్తపోటు 120/80 కన్నా మించకుండా చూసుకోవాలి. అంతకన్నా తక్కువున్నా మంచిదే.

**పొగ అలవాటు**

సిగరెట్లు, బీడీలు, చుట్టల వంటి వాటిల్లోని నికొటిన్, కార్బన్ మోనాక్సైడ్ గుండె రక్తనాళాల వ్యవస్థను దెబ్బతీస్తాయి. పక్షవాతానికి బీజం వేస్తాయి. పొగ అలవాటుకు గర్భనిరోధక మాత్రలు కూడా తోడైతే పక్షవాతం ముప్పు ఇంకాస్త ఎక్కువవుతుంది.

**మధుమేహం**

పక్షవాతం బాధితుల్లో ప్రతి ఐదు మందిలో ఒకరు మధుమేహులే. మిగతావారితో పోలిస్తే మధుమేహంతో బాధపడేవారు పక్షవాతం నుంచి కోలుకోవటమూ కష్టమే. దీర్ఘకాలంగా రక్తంలో గ్లూకోజు స్థాయులు ఎక్కువగా ఉంటుంటే రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు, మధుమేహంతో బాధపడే చాలామందిలో రక్తపోటు, రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులూ ఎక్కువగానే ఉంటాయి. బరువు కూడా ఎక్కువే. ఇవన్నీ పక్షవాతం ముప్పును పెంచేవే. కాబట్టి రక్తంలో గ్లూకోజు నియంత్రణలో ఉండేలా చూసుకోవటం ఎంతైనా అవసరం.

**ఆహారం**

గది ఉష్ణోగ్రతలో చిక్కబడే కొవ్వులు, నూనెలు (సంతృప్త కొవ్వులు), వనస్పతి వంటి ట్రాన్స్ ఫ్యాట్స్ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగేలా చేస్తాయి. ఉప్పు ఎక్కువగా ఉండే పదార్థాలతోనూ రక్తపోటు పెరుగుతుంది. ఎక్కువ కేలరీలనిచ్చే ఆహారం ఊబకాయానికి దారితీస్తుంది. కాబట్టి ఇలాంటి కొవ్వులు, ఉప్పు, పిండి పదార్థాల విషయంలో జాగ్రత్త అవసరం. శాకాహారం ఎక్కువగా తీసుకోవాలి. రోజుకు ఐదు, అంతకన్నా ఎక్కువసార్లు కూరగాయలు, పండ్లు తినటం మంచిది. ఇది పక్షవాతం నివారణకు తోడ్పడుతుంది.

**వ్యాయామం**

శారీరక శ్రమ, వ్యాయామంతో పక్షవాతం ముప్పు తగ్గుతుంది. అంతేకాదు, పక్షవాతానికి దారితీసే గుండెజబ్బు, ఊబకాయం/అధిక బరువు, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం ముప్పులూ తగ్గుముఖం పడతాయి. రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేసినా పక్షవాతం ముప్పు 25% మేరకు తగ్గుతుంది. వ్యాయామం చేయటానికి సమయం దొరకటం లేదని భావిస్తే ఎక్కువసేపు ఒకేదగ్గర కూర్చోకుండానైనా చూసుకోవాలి.

**ఊబకాయం**

ప్రతి 5 పక్షవాతం కేసుల్లో ఒకరు ఊబకాయం మూలంగానే దీని బారినపడుతున్నారు. అధిక బరువుతో 22% మేరకు, ఊబకాయంతో 64% మేరకు పక్షవాతం ముప్పు పెరుగుతుండటం గమనార్హం. ఎందుకంటే అధిక బరువు, ఊబకాయంతో రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు ముంచుకొచ్చే ప్రమాదముంది. ఇవన్నీ పక్షవాతానికి దారితీసేవే. కాబట్టి బరువు ఎక్కువుంటే వెంటనే తగ్గించుకోవటం ముఖ్యం. కనీసం 5 కిలోల బరువు తగ్గినా గణనీయమైన ప్రభావం కనిపిస్తుంది.

**అధిక కొలెస్ట్రాల్**

చాలావరకు కొలెస్ట్రాల్ కాలేయంలో తయారవుతుంది. ఇది లైపోప్రొటీన్ల ద్వారా రక్తంలో కలిసి ప్రవహిస్తుంటుంది. లైపోప్రొటీన్లు రెండు రకాలు. 1. లో డెన్సిటీ లైపోప్రొటీన్ (ఎల్‌డీఎల్). దీన్నే మనం చెడ్డ కొలెస్ట్రాల్‌గా భావిస్తాం. 2. హై డెన్సిటీ లైపోప్రొటీన్ (హెచ్‌డీఎల్). ఇది మంచి కొలెస్ట్రాల్. చెడ్డ కొలెస్ట్రాల్ స్థాయులు మితిమీరితే రక్తనాళాల లోపల పూడికలకు దారితీస్తుంది. దీంతో పక్షవాతం ముప్పు పెరుగుతుంది. మాంసం, కొవ్వులు తక్కువగా తినటం.. వ్యాయామం చేయటం వంటి జీవనశైలి మార్పులు.. అవసరమైతే మందులు వాడుకోవటం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు.

**రక్తనాళ సమస్యలు**

కొందరికి మెడ వద్ద ధమనిలో పూడికలు ఏర్పడుతుంటాయి (కెరొటిడ్ ఆర్టరీ డిసీజ్). దీంతో రక్తనాళం లోపలి మార్గం సన్నబడి, మెదడుకు రక్త సరఫరా తగ్గుతుంది. పూడికలు రక్తనాళం గోడల నుంచి విడిపోయి రక్తం గడ్డ కట్టొచ్చు. ఇది పక్షవాతానికి దారితీస్తుంది. కొందరికి కాళ్లు, చేతుల నుంచి గుండెకు రక్తాన్ని తీసుకొచ్చే రక్తనాళాల్లోనూ పూడికలు ఏర్పడొచ్చు. ఇవి గలవారికీ కెరొటిడ్ ఆర్టరీ తలెత్తే ముప్పు పెరుగుతుంది.

**గుండె లయ తప్పటం**

గుండె అస్తవ్యస్తంగా కొట్టుకునే సమస్యతో (ఏట్రియల్ ఫిబ్రిలేషన్) బాధపడేవారికి పక్షవాతం వచ్చే అవకాశం ఐదు రెట్లు ఎక్కువ. ఎందుకంటే గుండె పైగదులు సరిగా పనిచేయకపోతే రక్తం నిల్వ ఉండిపోయి, రక్తం గడ్డలు ఏర్పడతాయి. ఇవి మెదడుకు చేరుకొని పక్షవాతానికి దారితీయొచ్చు. అందువల్ల ఏట్రియల్ ఫిబ్రిలేషన్ గలవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. నిద్రలో శ్వాసకు అడ్డంకి తలెత్తటానికీ (స్లీప్ అప్నియా) గుండె లయ అస్తవ్యస్తం కావటానికీ దగ్గరి సంబంధముంది. ఇవి రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం పోసినట్టే.

**కుంగుబాటు, ఒత్తిడి**

ప్రతి 6 పక్షవాతం కేసుల్లో ఒకటి మానసిక సమస్యలతో ముడిపడినవే. వీటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది కుంగుబాటు, ఒత్తిడి గురించే. వీటితో పక్షవాతం, స్వల్ప పక్షవాతం (టీఐఏ) తలెత్తే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువ. ముఖ్యంగా మధ్యవయసు, వృద్ధుల్లో ఇలాంటివి ఎక్కువగా కనిపిస్తుంటాయి. కాబట్టి మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు. కుంగుబాటు, ఒత్తిడి లక్షణాలు కనిపిస్తే వెంటనే సైకియాట్రిస్టును సంప్రదించాలి. అవసరమైతే తగు చికిత్స తీసుకోవాలి.

## ప్రజల్లో తగ్గుతోన్న కరోనా ‘యాంటీ బాడీస్’




ప్రాణాంతక కరోనా వైరస్ బారిన పడిన వారు ప్రాణాలతో బయట పడాలంటే వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొనే ‘యాంటీ బాడీస్ (రోగ నిరోధక శక్తి)’ శరీరంలో పెంచుకోవడం ఒక్కటే మార్గమని ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్తలు మొదటి నుంచి చెబుతున్న విషయం తెల్సిందే. ఎందుకంటే కరోనా చికిత్సకు సరైన మందు ఇంతవరకు లేకపోవడమే. రోగ నిరోధక శక్తిని పెంచే వ్యాక్సిన్లు కూడా ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో సహజ సిద్ధంగా అంటే ఆరోగ్యకరమై ఆహారంతోపాటు శారీరక వ్యాయామం చేయడం మరో మార్గమని కూడా వైద్యులు సూచిస్తూ వస్తున్నారు. కొందరిలో సహజ సిద్ధంగానే రోగ నిరోధక శక్తి ఉంటుంది. అయితే ఈ రోగ నిరోధక శక్తి బ్రిటీష్ ప్రజల్లో క్రమంగా తగ్గుతూ వస్తోందని తాజాగా నిర్వహించిన పరీక్షల్లో తేటతెల్లం అవడం ఆందోళనకరమైన విషయం. కరోనా వైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరగుతున్న నేపథ్యంలో రోగ నిరోధక శక్తి కూడా ప్రజల్లో అదే శాతంలో లేదా అంతకన్నా ఎక్కువ మందిలో పెరగుతూ రావాలి. కానీ అందుకు విరుద్ధంగా తగ్గడం బ్రిటీష్ శాస్త్రవేత్తలకు అంతుపట్టకుండా ఉంది. కరోనా వైరస్‌ను ఎదుర్కొనే యాంటీ బాడీస్‌కు సంబంధించి గత జూన్ నెలలో నిర్వహించిన పరీక్షల్లో బ్రిటన్ జనాభాలో ఆరు శాతం జనాభాలో యాంటీ బాడీస్ ఉన్నట్లు తేలింది. సెప్టెంబర్ నెల నాటికి యాంటీ బాడీస్ కలిగిన వారి సంఖ్య 4.4 శాతానికి పడిపోయిందని తేలింది. దేశంలోని మొత్తం జనాభాకుగాను దేశ నలుమూలల నుంచి 3,65,000 మంది శాంపిళ్లను సేకరించడం ద్వారా ‘రియాక్ట్ 2’ పేరిట పరిశోధకులు జరిపిన అధ్యయనంలో వెల్లడయింది. ప్రజల్లో యాంటీ బాడీస్ తగ్గిపోవడం అంటే వారిలో కరోనా వైరస్‌ను ఎదుర్కొనే శక్తి తగ్గిపోవడం కనుక ప్రజలు ఈ విషయంలో ఆందోళన చెందడం సహజమే.

కొన్ని సందర్భాంలో ప్రజల్లో యాంటీ బాడీస్ పడి పోవడం కూడా సాధారణమేనని, మెమోరీ సెల్స్‌గా పిలిచే బీ సెల్స్ పడి పోకూడదని, తాము జరిపిన పరిశోధనల్లో బీ సెల్స్ పడిపోయాయా లేదా అన్న అంశాన్ని పరిశోధించలేదని, ఈ కారణంగా యాండీ బాడీస్ పడి పోవడం పట్ల అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు.

వ్యాక్సిన్ల వల్ల కూడా యాండీ బాడీస్ పెరగుతాయని వారు చెప్పారు.

## ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!



మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పరిశీంచి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.


**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట. ఒక వేళ ఎవరైనా ఆ తప్పులను గుర్తు చేస్తే ఎప్పుడు? అవునా అంటూ జీనియస్‌లు ప్రతిస్పందిస్తారంట.

# ఇంటి వైద్యానికి జై!



కొవిడ్-19 కొత్త పాఠాలు నేర్పింది. వైద్యం తీరుతెన్నులను గణనీయంగా మార్చేసింది. అత్యవసరమైతే తప్ప ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో టెలీ మెడిసిన్‌కు ఎనలేని ప్రాధాన్యం పెరిగింది. ఫోన్, వాట్సాప్, వెబ్‌సైట్ల ద్వారానే డాక్టర్లను సంప్రదించటం పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో మన గురించి డాక్టర్లకు కచ్చితమైన సమాచారం అందించేదెలా? ఈ విషయంలో క్లినిక్‌లలో తరచూ వాడే కొన్ని పరికరాలను ఇంట్లో ఉంచుకోవటం ఎంతగానో మేలు చేస్తుంది. డాక్టర్లు అడిగే విషయాల గురించి వెంటనే వివరించటానికి.. సమస్య మామూలుదా? అత్యవసరమైందా? అనేది తెల్చుకోవటానికిది ఉపయోగపడుతుంది.

**థర్మామీటర్:** ప్రస్తుతం డాక్టర్లంతా ముందుగా అడిగేది జ్వరం గురించే. దీన్ని తెలుసుకోవటానికి థర్మామీటరు తప్పనిసరి. కాబట్టి ఇంట్లో పాదరస రహిత థర్మామీటర్ (డిజిటల్ థర్మామీటర్) ఉంచుకోవటం మంచిది. దీన్ని ఉపయోగించటం తేలిక. శరీర ఉష్ణోగ్రతను బట్టి డాక్టర్లు రకరకాల జబ్బులను అంచనా వేస్తారు. ఈ రోజుల్లో జ్వరం 100 డిగ్రీల సెల్షియస్ కన్నా తక్కువుంటే కొవిడ్‌గా, 101 కన్నా ఎక్కువుంటే ఇతరత్రా వైరల్ ఇన్‌ఫెక్షన్లుగా భావించొచ్చు. జ్వరం దశ దశలుగా ఎక్కువవుతూ వస్తుంటే టైఫాయిడ్‌గా, సాయంత్రం పూట జ్వరం వస్తుంటే క్షయగా, ఉష్ణోగ్రత 104 కన్నా ఎక్కువుంటే మలేరియాగా.. ఇలా ఒక అంచనాకు రావటానికి వీలుంటుంది.

**బరువు యంత్రం:** నాణ్యమైన బరువు తూచే పరికరం కూడా ముఖ్యమే. స్ప్రింగుతో కూడిన దాని కన్నా ఎలక్ట్రానిక్ పరికరమైతే మేలు. దీంతో ఎప్పటికప్పుడు బరువు పెరగటం, తగ్గటం తెలుసుకోవచ్చు. గుండె, కిడ్నీ, కాలేయ సమస్యలు గలవారిలో ఒంట్లో నీరు నిల్వ ఉండిపోతుంటుంది. ఇది బరువులో ప్రతిఫలిస్తుంది. దీని ద్వారా మందులు పనిచేస్తున్నాయా? మోతాదు పెంచాల్సి ఉంటుందా? అనేవి తెలుసుకోవచ్చు.

**గ్లూకోమీటరు:** ఇటీవలి కాలంలో ఇది ఇంటింటి పరికరంగా మారిపోయింది. భోజనానికి ముందూ తర్వాతా రక్తంలో గ్లూకోజు మోతాదులు తెలుసుకోవటాకిది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్సులిన్ తీసుకునేవారు ఎప్పటికప్పుడు గ్లూకోజు మోతాదులు తెలుసుకోవటానికి, గ్లూకోజు మోతాదు బాగా పడిపోయిందనే అనుమానం వచ్చినప్పుడు వెంటనే పరీక్షించుకోవటానికి ఉపయోగపడుతుంది. ఇలా ఎవరికివారు ఇన్సులిన్ మోతాదు మార్చుకోవచ్చు. లేదూ డాక్టర్‌ను సంప్రదించి సలహా తీసుకోవచ్చు. కొవిడ్ దుష్ప్రభావాలకూ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటున్న తరుణంలో గ్లూకోమీటరు ఇంట్లో ఉండటం తప్పనిసరి అవుతోంది.

**రక్తపోటు పరికరం:** జబ్బులు ఏవైనా డాక్టర్లు విధిగా రక్తపోటు పరీక్షిస్తుంటారు. ఆసుపత్రులకు వెళ్లలేని ప్రస్తుత పరిస్థితుల్లో ఇంట్లో ఒక బీపీ పరికరం ఉంచుకోవటం ఎంతైనా మంచిది. ఇప్పుడు పాదరస రహిత, స్టెతస్కోప్ అవసరం లేని ఎలక్ట్రానిక్ బీపీ పరికరాలు బాగానే అందుబాటులో ఉన్నాయి. వీటితో ఇంట్లోనే రక్తపోటును తేలికగా పరీక్షించుకోవచ్చు. దీన్ని బట్టి రక్తపోటు తీరుతెన్నులను తెలుసుకోవచ్చు. అవసరమైతే డాక్టర్లు మందుల మోతాదు పెంచటం, తగ్గించటం చేస్తారు.

**పీక్ ఫ్లో మీటర్:** ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తెలిపే పరికరమిది. గట్టిగా శ్వాస తీసుకొని ఒక్కసారిగా ఇందులోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో అత్యధిక నిశ్వాస ప్రవాహ వేగం బయటపడుతుంది. ఆస్థమా వంటి ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సమస్యలు గలవారికిది బాగా ఉపయోగపడుతుంది. మందుల మోతాదు పెంచినా నిశ్వాస వేగం పెరగకపోతే ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంటుంది. ఇలా అత్యవసర పరిస్థితిని ముందుగానే పసిగట్టటానికి వీలుంటుంది.

**చిన్న టార్చిలైటు:** నోట్లో నాలుక, అంగిలి, కొండ నాలుక వరకు అన్ని భాగాలను దీంతో స్పష్టంగా చూడొచ్చు. ఆన్‌లైన్ ద్వారా డాక్టరుకు చూపించొచ్చు. రక్తహీనతలో నాలుక పాలిపోతుంది. తీవ్ర బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లలో నోరంతా ఎర్రగా అయిపోతుంది. ఇలా రకరకాల జబ్బులను తెలుసుకోవటాకిది ఉపయోగపడుతుంది.

**భూతద్దం:** చర్మ సమస్యలను, చర్మం మీద తలెత్తే మార్పులను స్పష్టంగా గుర్తించటానికిది అవసరం. చర్మం మీద మచ్చల రంగు, వాటి అంచులు, అంచుల మీది బొడిపెల ఆధారంగా బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను గుర్తించొచ్చు. పైకి కనిపించకుండా ఉండిపోయే ఇతరత్రా జబ్బులనూ చర్మం మీద తలెత్తే మార్పులతో పసిగట్టొచ్చు. భూతద్దంతో డాక్టర్‌కు చూపించటం కష్టమనుకుంటే ఫోన్ ద్వారా ఫోటో తీసి, పెద్దదిగా చేసి పంపొచ్చు.

**స్టెతస్కోప్:** డాక్టర్ అనగానే గుర్తొచ్చేది ఇదే. దీంతో గుండె ఎలా కొట్టుకుంటోంది? శ్వాస తీసుకుంటున్నప్పుడు ఎలాంటి చప్పుడు వస్తోంది? అనేది తెలుసుకోవచ్చు. గుండె లయలో తేడాలు గుర్తిస్తే వెంటనే డాక్టర్ల దృష్టికి తీసుకురావొచ్చు. స్టెతస్కోప్‌తో వృద్ధుల్లో వినికిడి లోపాన్నీ తెలుసుకోవచ్చు. స్టెతస్కోప్ చెవులకు తగిలించినా చప్పుడును గుర్తించలేకపోతే వినికిడి లోపం ఉందనే అనుకోవచ్చు.

**కొలత టేపు:** ఇది దాదాపు అందరి ఇళ్లలోనూ ఉండేదే. దీంతో ఎత్తును కొలుచుకొని, ఎత్తుకు తగిన బరువు ఉన్నారో లేదో తెలుసుకోవచ్చు. తుంటి, నడుం చుట్టుకొలతల మధ్య నిష్పత్తిని లెక్కించటానికీ అవసరమవుతుంది. గుండె, కిడ్నీ, కాలేయ సమస్యలు గలవారు తరచూ నడుం చుట్టు కొలతను చూసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా డాక్టర్లు ఒంట్లో నీరు నిల్వ ఉండిపోతుండటాన్ని అంచనా వేస్తారు. శ్వాస సమస్యలు గలవారు ఊపిరి తీసుకున్నప్పుడు ఛాతీ విస్తరించే కొలతను బట్టి ఊపిరితిత్తుల సామర్థ్యాన్నీ అంచనా వేస్తారు.

**పల్స్ ఆక్సీమీటర్:** కొవిడ్ విజృంభణతో ఉన్నట్టుండిది అత్యవసర పరికరంగా మారిపోయింది. దీంతో రక్తంలో ఆక్సిజన్ మోతాదులతో పాటు గుండె వేగమూ తెలుస్తుంది. ఆక్సిజన్ 95 కన్నా తగ్గటం ప్రమాదకరం. ఇలాంటివారు ఆయాసం లేకపోయినా ఆసుపత్రిలో చేరటం అత్యవసరం. ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎప్పటికప్పుడు పసిగట్టటానికి పల్స్ ఆక్సీమీటర్ తోడ్పడుతుంది. ఆక్సిజన్ 95 కన్నా ఎక్కువుంటే ఇంట్లోనే ఉండి చికిత్స తీసుకోవచ్చు. అలాగే ఆరు నిమిషాల సేపు నడిచిన తర్వాత రక్తంలో ఆక్సిజన్ మోతాదులు పడిపోతుంటే కూడా అప్రమత్తం కావొచ్చు. ఇలా అత్యవసర పరిస్థితిని తెలుసుకోవటానికి వీలుండటం వల్ల దీంతో ఒక రకమైన ధైర్యం కూడా వస్తోంది. ఆస్థమా, సీవోపీడీ, ఎంఫెసీమా వంటి శ్వాస సమస్యలు.. అలాగే గుండె జబ్బులు గలవారికీ ఉపయోగపడుతుంది.

# ఆదిశంకరుని అడుగుజాడలు ఆదర్శనీయం

- స్వరూపానందేంద్ర
- ఘనంగా శంకర జయంతి వేడుకలు
- శంకర సౌరభం పేరుతో ధార్మిక సభ
- అలరించిన శంకరాచార్య విరచిత గేయాలాపన
- వేద పండితులను ప్రోత్సహిస్తూ వేదసభ
- శంకర స్వరఝరి పేరుతో సాంస్కృతిక ఆరాధన



శంకర జయంతి వేడుకల్లో పీఠాధిపతులతో కలెక్టరు మల్లికార్జున



పెందుర్తి (విజయభాను న్యూస్) : యావత్ విశ్వమంతటికీ ఆదిశంకరాచార్యులు మాత్రమే జగద్గురువులు అవుతారని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి స్పష్టం చేసారు. భారతావనిలో ఆదిశంకరులు అవతరించకపోతే సనాతన హిందూ ధర్మానికి విఘాతర్పడేదని అన్నారు. అవైదిక మతాలు, ఛాందస మతాలు, శూన్య మతాలు విస్తరిస్తూ నాస్తిక వాదనలు పెరుగుతున్న సమయంలో ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, వేదాంత ప్రచారం ద్వారా సనాతన ధర్మాన్ని శంకరాచార్య నిలబెట్టారని గుర్తు చేసారు. శంకర జయంతి సందర్భంగా విశాఖ శ్రీ శారదాపీఠంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామితో కలిసి ఆదిశంకరుల ప్రతిమకు విశేష అభిషేకం నిర్వహించి మహా మంగళ హారతులిచ్చారు. పీఠ ప్రాంగణంలో పండితు ఉపనిషత్తులను పారాయణ చేసారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. విగ్రహారాధనకు అతీతంగా పరమాత్మ స్వరూపాన్ని పరిశోధనాత్మక ధోరణిలో తెలియజేసిన ఏకైక గురువు జగద్గురు ఆదిశంకరాచార్యుల వారేనని తెలిపారు. జ్ఞానం వల్ల మోక్షం ప్రాప్తిస్తుందని తెలిపిన గురువులు కూడా ఆయనేనని అన్నారు. గొప్ప గురు సంప్రదాయం విశాఖ శ్రీ శారదాపీఠం సొంతమని తమ పరమ గురువులు సచ్చిదానంద, అద్వైతానందలను గుర్తు చేసుకున్నారు. శంకర సంప్రదాయాన్ని అనుసరిస్తున్న విశాఖ శ్రీ శారదాపీఠం జ్ఞాన పీఠంగా పేరు ప్రఖ్యాతులు పొందిందని తెలిపారు. శంకర తత్వాన్ని నిరంతరం భక్తులకు బోధిస్తున్న పీఠం కూడా తమదేనన్నారు. శంకరుల సంప్రదాయాన్ని పాటిస్తున్న పీఠాలను సందర్శిస్తే భోగంతో పాటు మరణానంతరం మోక్షం కూడా లభిస్తుందని స్పష్టం చేసారు.

**వేడుకగా, వేదోక్తంగా శంకర జయంతి**

శంకరులను స్మరిస్తూ విశాఖ శ్రీ శారదాపీఠంలో విశిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. లలితా సహస్ర నామాలను, విష్ణు సహస్ర నామాలను పారాయణ చేసారు. వందలాది మంది మహిళలు ఇందులో పాల్గొన్నారు. శంకరాచార్యుల వారిని స్మరిస్తూ వేద సభను చేపట్టారు. వేద పండితులకు ఈ సందర్భంగా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలు ప్రోత్సాహకాలను అందజేసారు. శంకరాచార్యుల వారి వేదాంత ధోరణులను ఈ సభలో గుర్తు చేసుకుకున్నారు. చతుర్వేదాలకు చెందిన పండితులు ఇందులో పాల్గొన్నారు. అనంతరం శంకర స్వర ఝరి పేరుతో సాంస్కృతిక ఆరాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శారదా సుబ్రమణియన్ బృందం శంకరాచార్య విరచిత గేయాలను ఆలపించారు

**సీతా ఆధ్వర్యంలో ఆలయ సంస్కృతిపై సదస్సు**

శంకర జయంతిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. భక్తుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ దేవాలయ పరిపాలనా సంస్థ(సీతా) ఆలయాల కార్యనిర్వహణ అధికారులకు సదస్సును ఏర్పాటు చేసింది. భారతీయ సనాతన సంప్రదాయం – ఆలయ సంస్కృతి పేరుతో జరిగిన సదస్సులో అనేకమంది ఈఓలు పాల్గొన్నారు. హిందూ ధర్మంలో ఆలయాల ప్రాధాన్యతను వివరిస్తూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉప కులపతి జీఎస్ కృష్ణమూర్తి ప్రసంగించారు. ఆలయాల పరిరక్షణతోనే హిందూ ధర్మం ఫరిఢవిల్లుతుందని అన్నారు. ఆలయాల నిర్వహణను అధికారులు గురుతర బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఈ సదస్సులో విశాఖ కలెక్టరు మల్లికార్జున, ఏయూ మాజీ వీసీ ప్రసన్నకుమార్, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ ఆజాద్, ఆర్జేసీ సురేష్, డీసీ విజయరాజ్, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ విభీషణ్ శర్మ, సీతా డైరెక్టర్ రామచంద్ర, అర్చక అకాడమీ డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

# సౌకర్యవంతమైన వసతులు ఏర్పాటు




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : కె.జి.హెచ్ లో వైద్యం కోసం వచ్చే రోగులతో పాటు వారి సహాయకులకు సౌకర్యవంతమైన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర, ఆరోగ్య, వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని తెలిపారు. మంగళవారం ఉదయం కె.జి.హెచ్ లో రూ.50 లక్షలతో ఆధునీకరించిన 200 పడకల సత్రాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు . రోగులతో పాటు వచ్చే సహాయకులకు ఏర్పాటు చేసిన వసతి గదులను, బెడ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ రూ.30 లక్షలు కలెక్టర్ సి.ఎస్.ఆర్ ఫండ్ నుండి మరో 20 లక్షలు ఇస్కాన్ సంస్థ అందించిన విరాళాలతో భవనాన్ని ఆధునీకించడం జరిగిందని తెలిపారు. సత్రం చుట్టూ సుందరీకరణ పనులు చేసారని తెలిపారు. ఈ సత్రం నందు 8 బ్లాకులలో ఒక్కొక్క బ్లాక్ కు 25 బెడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సత్రాన్ని ఇస్కాన్ సంస్థ వారు నిర్వాహణ భాద్యతలు చేపడతారని, ఒక్కొక్క బెడ్ నుండి రూ. 50/–లు నామినల్ రుసుము వసూలు చేసి మధ్యాహ్నాం మరియు రాత్రి బోజనాలు అందించడం జరుగుతాయన్నారు. ఆదునాతన వైద్య పరికరాల సమకూర్చుకొనుటకు హెచ్.పి.ఎల్. సంస్థ కె.జి.హెచ్ తో రూ.2.66 కోట్ల ఎం .ఓ.యు, అదే విదంగా పది ఆదునాతన అంబులెన్స్ లను సమకూర్చుకొనుటకు రూ 2.5 కోట్లతో ఎం .ఓ.యు కుదుర్చుకుందని మంత్రి తెలిపారు.

అంతకు ముందు మంత్రి సత్రం ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం నాడు నేడు ద్వారా సత్రం యొక్క పొటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు ఎం .వి.వి.సత్యన్నారాయణ, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.బుచ్చిరాజు, ఎ.పి. ఎం .ఐ.డి.సి, ఇ ఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మౌళిక వసతులతో ఏయూ సుసంపన్నం

- అభివృద్ధి కార్యక్రమాల ప్రత్యక్షంగా పరిశీలన
- ప్రగతి కార్యక్రమాలను మీడియాకు వివరించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి
- నాలుగు సంవత్సరాల కాలంలో ఘనమైన వృద్ధిని సాధించిన ఏయూ

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మౌళిక వసతులతో సుసంపన్నం చేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఏయూలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ఉదయం మీడియా ప్రతినిధులు స్వయంగా చూపిస్తూ వివరించారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుంచి ప్రారంభమైన మీడియా టూర్ సుమారు నాలుగు గంటలపాటు సాగింది. అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ సిటిజన్‌గా యువతను తీర్చిదిద్దుతూ, భారత్‌ను విశ్వగురువుగా నిలపడానికి తమవంతు కృషిచేస్తున్నామన్నారు. నూతన విద్యావిధానాన్ని శతశాతం కార్యరూపంలో చూపుతూ విద్యను అందిస్తున్న విధానం వివరించారు. వర్సిటీలో క్రీడ, మౌళిక వసతులు, హాస్టల్స్ నిర్మాణం, స్టార్టప్,ఇంక్యుబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఉపాధి అవకాశాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే విధంగా ఆ హబ్ ఏర్పాటు చేసామన్నారు. ఐదు అంతస్థుల్లో 45 వేల చదరపు అడుగుల



విస్తీర్ణంలో ఏర్పాటైన ఆ హబ్‌లో 92 స్టార్టప్ కంపెనీలు పనిచేస్తున్నాయన్నారు. సిరిపురం వద్ద నిర్మించి ఫార్మహబ్–ఎలిమెంట్ త్వరలో సేవలు ఆరంభిస్తుందన్నారు. దీనిలో నాలుగైదు ఫార్మ పరిశ్రమల భాగస్వామ్యం స్వీకరిస్తామన్నారు. బయలాజికల్ మోనిటరింగ్ అంశంపై పనిచేస్తామన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఫార్మ అనుసంధానంగా వందకుపైగా స్టార్టప్‌లు వచ్చే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో ఏయూకు అవసరమైన అతిపెద్ద ఆర్థిక వనరుగా ఎలిమెంట్ నిలుస్తుందన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థులంతా వీటిని వినియోగించుకోవచ్చునన్నారు. ఎంఎల్ఆర్ విభాగంలో అవంతి ఫౌండేషన్‌తో దాదాపు రూ 12 కోట్ల వ్యయంతో వెట్‌ల్యాబ్, ఇతర మౌళిక వసతులు అభివృద్ధి చేసామని వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం వద్ద నూతనంగా నిర్మించిన డిజిటల్ జోన్‌లో 10 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సమావేశ మందిరాలు, 650 కంప్యూటర్లతో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించే సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఏర్పాటు చేసిన నాస్‌కామ్ సెంటర్ పనితీరు, ప్రగతి తెలియజేశారు.

భవిష్యత్‌లో అత్యంత ప్రాచుర్యం పొందే డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేకంగా ఒక అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్ రూపకల్పన, వినియోగం, తయారీ వంటి అంశాలపై యువతకు ఈ




కేంద్రం శిక్షణ అందిస్తుందని, ఏయూ హెలీపాడ్ గ్రౌండ్‌కి చేరువలో దీనిని ఏర్పాటు చేసామన్నారు.

విశ్వవిద్యాలయం కళలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. దీనిలో భాగంగా దాతలు, వర్సిటీ నిధులతో కె.వి గోపాల స్వామి ఆడిటోరియంని పూర్వవైభవం తీసుకువస్తున్న విధానం వివరించారు. ఇంజనీరింగ్ కళాశాలలో అభివృద్ధి చేసిన అంబేద్కర్ ఆడిటోరియం స్వయంగా మీడియా మిత్రులకు చూపించారు. వీటిని నగరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులకు ఉచితంగా అందిస్తామన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన హాస్టల్స్ నిర్మిస్తున్నామని శివాజిపాలెంలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని మీడియాకు చూపించారు. పక్కనే పూర్వవిద్యార్థుల సహకారంతో నిర్మించిన ఆలుమ్ని హాస్టల్ భవనం, రూసా నిధులతో నిర్మించిన మెటా–హెచ్ హాస్టల్, ఫార్మశీ విద్యార్థినులకోసం నిర్మించిన హాస్టల్, ఆధునీకరించిన సమత, మమత న్యాయ కళాశాల హాస్టల్స్, నాగార్జున వసతి గృహం, శాతవాహన హాస్టల్‌లను మీడియాకు చూపించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ పనితీరును మీడియా ప్రతినిధులకు వివరించారు. ఏయూలో నూతనంగా ముగ్గురు ప్లేస్‌మెంట్ అధికారులను నియమించి, ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. త్వరలో సైన్స్, ఆర్ట్స్, న్యాయ, ఫార్మశీ, ఇంజనీరింగ్ కళాశాలల పరిధిలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. నాడు–నేడు స్ఫూర్తితో అనేక హాస్టల్ భవనాలను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం జరిగిందని వివరించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌ఏ ఎల్‌పిజి హాస్టల్ భవనాన్ని సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేయడం,ప్లేస్‌మెంట్స్ తదితర అంశాలను వివరించారు.

త్వరలో ఏయూ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ పెద్దెత్తున మెక్కలు నాటి, సంరక్షించి, వృక్షాలుగా పెంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఏయూలో అభివృద్ధిచేసిన నూతన మైదానాలు, వసతులను తెలియజేశారు. సమాజంలో వివిధ రంగాల నిపుణులను ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్‌గా ఏయూలో స్వీకరిస్తామన్నారు. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలను వివరించారు. ఫుడ్ టెక్నాలజీ ల్యాబ్‌ల ఏర్పాటు చేస్తున్న విధానం వివరించారు. ఏప్రియల్ 26నుంచి ఏయూ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను రెండు వారాలు విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతిని సమాజానికి తెలియజేసే విధంగా మీడియా కృషిచేయాలని వీసీ ప్రసాద రెడ్డి కోరారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణ మోహన్, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య కె.విశ్వేస్వర రావు, ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య కె.వెంకట రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# గోడ పత్రికలను అతికిస్తే చర్యలు తప్పవు

జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) :నగరంలో అనుమతి లేకుండా విచ్చలవిడిగా గోడ పత్రికలను అతికిస్తే చర్యలు తీసుకుంటామని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ హెచ్చరించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 5 జోన్లలోని లలిత కాలనీ, దొండపర్తి, రైల్వే న్యూ కాలనీ, డైమండ్ పార్కు, కంచరపాలెం, జ్ఞానాపురం, తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకటన దారులు నగర గోడలపై విచ్చలవిడిగా గోడ పత్రికలను అతికిస్తే చర్యలు తీసుకుంటామని, గోడ పత్రికలను అతికించే వారిపై నిఘా ఉంచి వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, ఆయా వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. అలాగే పారిశుధ్య కార్మికులు ఉదయం గం.5.30నిమిషాలకు మస్తర్ అయిన వెంటనే 6.00 గంటలకు విధులలో ఉండాలని, అలాగే "క్లాప్" వాహనాలుతో పాటు ఇతర చెత్తను తరలించే వాహనాలు 6.00గంటల నుండి విధులలో ఉండాలన్నారు.

దుకాణదారులు రాత్రి పూట దుకాణం మూసిన తర్వాత వారి చెత్తను రోడ్లపై వేస్తున్నారని ఇకపై అలా చేయకుండా జివిఎంసి చెత్త తరలించే వాహనానికి అందించేలా అవగాహన కల్పించాలన్నారు. తాటిచెట్ల పాలెం, రైల్వే ఆశీర్వాద్ కమ్యూనిటీ హాలు వద్ద చెత్త అధికంగా కనిపిస్తుందని, మధ్యాహ్నాం పారిశుధ్య కార్మికులను ఉపయోగించి శుభ్రం చేయించాలన్నారు. శంకరమఠం, జ్ఞానాపురం, ఎర్నిమాంబ మందిరం, డైమండ్ పార్కు, తదితర ప్రాంతాలలో చెత్త కుప్పలుకుప్పలుగా కనిపిస్తుందని, పారిశుధ్య కార్మికులచే యుద్ధ ప్రాతిపదికన చెత్తకుప్పలు తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టరు ను ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com